

# మనజనప్రగతి

జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక

సంపుటి : 6 సంచిక : 191 పేజీలు : 8 వెల : రూ.2/- గురువారం 06 ఆగస్టు 2026

Kadapa, Ananthapur, Chittor, Vishakapatanam, Srikakulam, Elluru, Thirupathi, Ongole, Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool


## మళ్లీ కీలక వడ్డీరేట్లను మార్చని ఆర్‌బీఐ

రెపో రేటు 5.25 శాతంగానే కొనసాగించిన ఆర్‌బీఐ

ద్రవ్య విధానంలో తటస్థ వైఖరి

ఎస్‌డీఎఫ్ 5%, ఎంఎస్ఎఫ్, బ్యాంక్ రేటు 5.5%గా కొనసాగింపు

ప్రపంచ వాణిజ్య అనిశ్చితిపై ఆర్‌బీఐ ఆందోళన

దేశీయ ఆర్థిక వ్యవస్థ బలంగానే ఉందన్న ఆర్‌బీఐ



2లో.

## విశాఖ రూపురేఖలు మార్చే మాస్టర్ ప్లాన్..


విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధి ప్రణాళికలపై సీఎం చంద్రబాబు సమీక్ష

రూ.9.50 లక్షల కోట్ల భారీ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యం

ప్రభుత్వ వాటాగా రూ.4 లక్షల కోట్లు, ప్రైవేట్ రంగం నుంచి రూ.5.30 లక్షల కోట్లు

మూలపేట పోర్టు నుంచి రాజమండ్రి అఖండ గోదావరి ప్రాజెక్టు వరకు అభివృద్ధి

ఏఐ డేటా సెంటర్లు, పోర్టు ఆధారిత పరిశ్రమలు, పర్యాటకంపై ప్రత్యేక దృష్టి



**అమరావతి,మన జనప్రగతి ఆగస్టు 05:** సూక్ష్మ స్థాయి ప్రణాళిక ద్వారా విశాఖ రీజియన్ మొత్తం అభివృద్ధి చేయాలన్నదే వీఈఆర్ విశాఖ ఎకనామిక్ రీజియన్ ప్రాజెక్టు లక్ష్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. బుధవారం విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృద్ధి ప్రణాళికలపై అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష సమావేశం నిర్వహించారు**మిగతా 2లో...**

## డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో ఏపీ యువత భాగస్వామ్యం

ఐబీఎం ఫ్యూచర్‌నౌ సెంటర్ తోడ్పాటు

విశాఖలో సెంటర్‌ను ప్రారంభించిన మంత్రి లోకేశ్




**విశాఖపట్నం,మన జనప్రగతి ఆగస్టు 05:** : ప్రపంచ డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో ఏపీ యువత భాగస్వామ్యం కావాలని మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. ప్రపంచ దిగ్గజ ఐటీ సంస్థ ఐబీఎం నూతన ఐబీఎం కన్సల్టింగ్ ఫ్యూచర్ నౌ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ సేవలు, సాంకేతికత ఆధారిత ఆవిష్కరణలకు ప్రపంచ కేంద్రంగా విశాఖపట్నం ఆవిర్భవించడాన్ని ఐబీఎం ఫ్యూచర్‌నౌ సెంటర్ తోడ్పాటును అందిస్తోందన్నారు.**మిగతా 2లో...**

## సీమ అవసరాలకు శ్రీశైలం నీరు

2027 జూన్ వరకు భద్రపరచుకోవాల్సిందే

నీటిని విడుదల చేసినట్లు వెల్లడించిన మంత్రి నిమ్మల



**అమరావతి,మన జనప్రగతి ఆగస్టు 05:** రాయలసీమ తాగునీటి అవసరాల కోసం శ్రీశైలం నుంచి నీటిని విడుదల చేశామని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. బుధవారం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. ఎల్‌నినో నేపథ్యంలో 2027 జూన్ వరకు శ్రీశైలం జలాలను తాగునీటి కోసం భద్రపరచుకోవాలని అన్నారు. నేటికి శ్రీశైలం వద్ద ఉన్న 119 టీఎంసీలకు తోడు, రాబోయే 10 రోజులలో మరొక 100 టీఎంసీల వరకు ఇన్ ఫ్లో రావచ్చని అంచనా వేస్తున్నామన్నారు. కృష్ణా జలాల్లో ఏపీ 63 శాతం వాటాను ప్రథమంగా తాగునీటికే ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. శ్రీశైలం రిజర్వాయర్ నీటిని ఎల్‌నినో దృష్ట్యా ప్రథమ **మిగతా 2లో...**

## విశాఖలో పీవీ సింధు అకాడమీకి శంకుస్థాపన

ఇది బహుళ క్రీడా కేంద్రం, సీఎం చంద్రబాబు సూచనతోనే రూపకల్పన

సంస్థలే ఛాంపియన్లను నిర్మిస్తాయని, క్రీడలు వ్యక్తిత్వాన్ని పెంచుతాయని వ్యాఖ్య

ఏపీని క్రీడాకారులను తయారు చేసే గమ్యస్థానంగా మార్చడమే లక్ష్యం

ప్రతి బిడ్డలో స్ఫూర్తి నింపిన సింధుకు లోకేశ్ అభినందనలు

2లో.



## రైతులు ఆత్మహత్యలు పట్టవా ?

### : కూటమి ప్రభుత్వంపై జగన్ విమర్శనాస్త్రాలు

దేవరపల్లిలో పొగాకు రైతులను కలిసిన వైఎస్ జగన్

**అమరావతి,మన జనప్రగతి ఆగస్టు 05:** వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్.. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రభుత్వ విధానాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. తూర్పు గోదావరి జిల్లా దేవరపల్లిలో బుధవారం పర్యటించిన ఆయన, పొగాకు కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ విధ్వంసం సృష్టిస్తోందని **మిగతా 2లో...**



## న్యాయవాదుల రక్షణ బిల్లు ముసాయిదా రూపకల్పనకు గ్రీన్ సిగ్నల్

న్యాయ కార్యదర్శిని ఆదేశించిన న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

న్యాయవాదుల రక్షణకు, సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం- మంత్రి ఫరూక్ స్పష్టీకరణ



2లో.

## తుమ్మిడిహెట్టికి అనుమతులు ఇప్పించండి..



తుమ్మడిహట్టి పెంపునకు ఒత్తడి తెండి

మహారాష్ట్రను ఒప్పించే బాధ్యత తీసుకోండి

కేంద్రమంత్రి సిఆర్ పాటిల్‌కు సిఎం రేవంత్ వినతి

అటవీ పర్యావరణ అనుమతలుపై భూపేంద్రయాదవ్‌తో చర్చ

ప్రధాని మోడీని తిడితే కేసు పెట్టామని వెల్లడి

బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎందుకు పెట్టలేదని ప్రశ్న

**న్యూఢిల్లీ,మన జనప్రగతి ఆగస్టు 05:** తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు ఎత్తు పెంపునకు మహారాష్ట్రతో చర్చలకు జోక్యం చేసుకోవాలని కేంద్రమంత్రి సీఆర్ పాటిల్‌ని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి కోరారు. 148 మీటర్ల ఎత్తు నిర్మాణానికి గతంలోనే ఆ రాష్ట్రం అంగీకరించిన విషయాన్ని సీఎం వివరించారు. 150 మీటర్ల ఎత్తుతో నిర్మాణానికి మహారాష్ట్రను ఒప్పించాలని విజ్ఞప్తి చేశారు. **మిగతా 2లో...**

## రాజకీయ పార్టీగా మారే ఆలోచన లేదు

జార్ఖండ్ నిరుద్యోగులకు సిజెపి మద్దతు

దేశంలో ప్రెజర్ గ్రూపుగా పనిచేస్తాం

సిజెపి నేత అభిజిత్ దీప్కే స్పష్టీకరణ



**ముంబై,మన జనప్రగతి ఆగస్టు 05:** జార్ఖండ్ ఉద్యోగ నియామక పరీక్షల్లో అక్రమాలు జరిగాయంటూ నిరసనలు తెలుపుతున్న అభ్యర్థులకు కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) మద్దతు**మిగతా 2లో...**

## అమెరికాలో భారతీయుల ఘనత..

'ఇండియా డే'గా ప్రకటిస్తూ మసాచుసెట్స్ గవర్నర్ ఉత్తర్వులు!

ప్రవాస భారతీయుల సేవలకు గుర్తింపుగా గవర్నర్ మౌరా హీలీ ప్రకటన

బోస్టన్ నగరంలోనూ 'ఇండియా డే'గా పాటిస్తూ మేయర్ ఉత్తర్వులు

భారత 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు భారత సంఘాల సన్నాహాలు

**న్యూఢిల్లీ,మన జనప్రగతి ఆగస్టు 05:** అమెరికాలో నివసిస్తున్న ప్రవాస భారతీయులకు అరుదైన గౌరవం దక్కింది. మసాచుసెట్స్ రాష్ట్రంలో ప్రతి ఏటా ఆగస్టు 15వ తేదీని 'ఇండియా డే'గా అధికారికంగా జరపాలని ఆ రాష్ట్ర గవర్నర్ మౌరా హీలీ ప్రకటించారు. రాష్ట్ర ఆర్థిక, సాంస్కృతిక ప్రగతిలో భారతీయ సమాజం **మిగతా 2లో...**



# సీమ అవసరాలకు శ్రీశైలం నీరు

మొదటి పేజీ తరువాయి

ప్రాధాన్యంగా తాగునీటికి విడుదల చేస్తున్నామని తెలిపారు. హంద్రీనీవా పరిధిలోని రిజర్వాయర్లకు తాగునీటి అవసరాల కోసం 13 టీఎంసీలు అవసరమని మంత్రి వెల్లడించారు. పోతిరెడ్డిపాడు పరిధిలోని రిజర్వాయర్లకు తాగునీటి కోసం10 టీఎంసీలను రేపటి నుంచి విడుదల చేస్తున్నట్లు చెప్పారు. అలాగే, తెలుగుగంగ ద్వారా చెన్నై తాగునీటికై 10 టీఎంసీల నీరు విడుదల చేయాల్సి ఉందన్నారు. నాగార్జున సాగర్, రైట్ కెనాల్, లెఫ్ట్ కెనాల్ పరిధి తాగునీటికి 32 టీఎంసీలు అవసరమన్నారు. వారం, వారం సమీక్ష చేసుకుని ఎల్‌నినో విపత్తును ఎదుర్కొనే విధంగా వర్షాలు, వరదల ఆధారంగా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడతామని తెలిపారు. జిల్లాల కలెక్టర్లు, ఇరిగేషన్, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయం చేసుకుంటూ నీటి భద్రతకు చర్యలు చేపట్టాలని మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశించారు.

# రైతులు ఆత్మహత్యలు పట్టవా ?

మొదటి పేజీ తరువాయి

ఆయన ఆరోపించారు. పొగాకు బ్యారన్లను పరిశీలించిన అనంతరం జగన్ మీడియాతో మాట్లాడారు. "మా ప్రభుత్వ హయాంలో కిలో పొగాకుకు సగటున రూ.289 ధర పలికింది. కొందరు రైతులు రూ.365 వరకు కూడా పొందారు. కానీ ఇప్పుడు ఈ ప్రభుత్వం వచ్చాక ధర రూ.236కు పడిపోయింది. పెట్టుబడి ఖర్చులు పెరుగుతుంటే, గిట్టుబాటు ధర తగ్గిపోవడంతో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు" అని జగన్ అన్నారు. ప్రభుత్వం కేవలం 21 శాతం పంటను మాత్రమే కొనుగోలు చేసిందని, మిగిలిన పంట విషయంలో వ్యాపారులు, సిండికేట్లతో కుమ్మక్కై రైతులను దగా చేస్తోందని విమర్శించారు.

గిట్టుబాటు ధర లేకపోవడంతో వెంకటేశ్వరరావు అనే రైతు ఆత్మహత్య చేసుకున్నాడని జగన్ వెల్లడించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు ప్రభుత్వ ప్రతినిధులు ఎవరూ వెళ్లకపోవడం దారుణమన్నారు. తమ హయాంలో అమలు చేసిన సున్నా వడ్డీ రుణాల పథకాన్ని, రైతు భరోసా కింద అదనంగా ఇచ్చే సహాయాన్ని రద్దు చేశారని, ఉచిత పంటల బీమాను కూడా ఎత్తివేశారని దుయ్యబట్టారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని మండిపడ్డారు.

# అమెరికాలో భారతీయుల ఘనత..

మొదటి పేజీ తరువాయి

పోషిస్తున్న కీలక పాత్రకు గుర్తింపుగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఆమె తెలిపారు. ఈ మేరకు ఒక అధికారిక ప్రకటన జారీ చేశారు. 1947లో బ్రిటిష్ పాలన నుంచి స్వాతంత్ర్యం పొంది, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారత్ ఆవిర్భవించిందని గవర్నర్ తన ప్రకటనలో కొనియాడారు. వైద్యం, టెక్నాలజీ, విద్య, వ్యాపారం వంటి రంగాల్లో ఇండియన్-అమెరికన్లు అందిస్తున్న సేవలను ప్రశంసించారు. అమెరికాలో నివసిస్తున్న 50 లక్షల మంది సహా ప్రపంచవ్యాప్తంగా ఉన్న 3.6 కోట్ల మంది ప్రవాస భారతీయుల పాత్రను ఆమె గుర్తుచేశారు. మరోవైపు, బోస్టన్ నగర మేయర్ మిషెల్ వూ కూడా ఆగస్టు 15ను 'ఇండియా డే'గా ప్రకటిస్తూ ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేశారు. బోస్టన్‌లో కొత్తగా భారత కాన్సులేట్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడాన్ని ఆమె స్వాగతించారు. గవర్నర్, మేయర్ల నిర్ణయంపై 'ఇండియా అసోసియేషన్ ఆఫ్ గ్రేటర్ బోస్టన్' (ఐఏజీబీ) వంటి భారతీయ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. భారత 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బోస్టన్ హార్బర్ వద్ద భారీ పరేడ్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నాయి. అమెరికా గడ్డపై భారతీయ సమాజానికి లభించిన ఈ గౌరవం పట్ల సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

# న్యాయవాదుల రక్షణ బిల్లు ముసాయిదా రూపకల్పనకు గ్రీన్ సిగ్నల్

**న్యాయ కార్యదర్శిని ఆదేశించిన న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**న్యాయవాదుల రక్షణకు, సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం- మంత్రి ఫరూక్ స్పష్టీకరణ**

**అమరావతి, మన జనప్రగతి ఆగస్టు 05:** ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల రక్షణ బిల్లు-2026( ఏపీ అడ్వకేట్స్ ప్రొటెక్షన్ బిల్ -2026)ను రూపొందించడానికి కూటమి ప్రభుత్వం కార్యాచరణ చర్యలకు ఉపక్రమించింది.



ముసాయిదాను వీలైనంత త్వరగా తయారు చేయాలని న్యాయశాఖ కార్యదర్శి ప్రతిభా దేవికి న్యాయ, మైనారిటీ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ మేరకు సంబంధిత అధికార యంత్రాంగం తో యుద్ధ ప్రాతిపదికన చర్చించి ముసాయిదా రూపకల్పనకు కార్యాచరణ చేపట్టాలని న్యాయశాఖ కార్యదర్శి కి సూచన చేసినట్లు మంత్రి ఫరూక్ బుధవారం అమరావతి లో విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. ముసాయిదా బిల్లు తయారైన వెంటనే తదుపరి చర్యల కోసం రాష్ట్ర అడ్వకేట్ జనరల్ తో పాటు ఆర్థిక శాఖ రిమార్కులను పరిగణలోకి తీసుకొని బిల్లు ఆమోదం కోసం మంత్రి మండలి సమావేశం ముందుకు తీసుకువెళ్లడం జరుగుతుందని మంత్రి తెలిపారు. న్యాయవాదు ల సంక్షేమానికి, రక్షణకు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వం లోని కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో మరణించిన 1173 మంది న్యాయవాదుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 4 లక్షలు ప్రకారం మొత్తం రూ. 46.92 కోట్లు ఆర్థిక సాయం ను కూటమి ప్రభుత్వం విడుదల చేసిన విషయాన్ని మంత్రి ఫరూక్ గుర్తు చేశారు.

# రాజకీయ పార్టీగా మారే ఆలోచన లేదు


మొదటి పేజీ తరువాయి

ప్రకటించింది. అవసరమైతే రాంచీకి వెళ్లి ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొంటామని సీజేపీ చీఫ్ అభిజిత్ దీప్కే వెల్లడించారు. మహారాష్ట్రలోని ఛత్రపతి సంభాజీనగర్‌లో మీడియాతో మాట్లాడిన దీప్కే, జూలై 29 నుంచి రాంచీలో జరుగుతున్న నిరవధిక ఆందోళనకు తమ సంఘీభావం ఉంటుందని చెప్పారు. తాము తప్పకుండా జార్ఖండ్ వెళ్తామని, అక్కడి విద్యార్థుల ప్రతీ డిమాండ్‌కు మద్దతుగా నిలుస్తామని చెప్పారు. ప్రస్తుతం సీజేపీ రాజకీయ పార్టీగా కాకుండా, ప్రెజర్ గ్రూప్‌గా పనిచేస్తుందని దీప్కే వెల్లడించారు. న్యాయవ్యవస్థ, రాజకీయాలు, మీడియా, ఎన్నికల సంఘం వంటి సంస్థలపై ప్రజల విశ్వాసం తగ్గుతోందని, వీటిలో జవాబుదారీతనం తీసుకురావడమే తమ ఉద్యమ లక్ష్యమని చెప్పారు. జార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌తో పాటు ఇతర నియామక పరీక్షల్లో జరిగిన అక్రమాలపై రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తులతో స్వతంత్ర దర్యాప్తు జరపాలని అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు.

# తెలంగాణలో ఎమర్జెన్సీకి ఇక ఒకే నంబర్..

## డయల్ 112తో అన్ని సేవలు

**హైదరాబాద్,మన జనప్రగతి ఆగస్టు 05:**




తెలంగాణలో అత్యవసర సేవల కోసం ఇకపై ఒకే నంబర్ అందుబాటులో ఉంటుంది. ఇప్పటి వరకు పోలీసులకు 100, అంబులెన్స్, అగ్నిమాపక సేవలకు వేర్వేరు నంబర్లను ఉపయోగించగా, ఇక నుంచి వాటన్నింటికీ డయల్ 112 అమల్లోకి వచ్చింది. హైదరాబాద్‌లో కొత్త ఎమర్జెన్సీ కాల్ సెంటర్‌ను డీజీపీ సీవీ ఆనంద్ ప్రారంభించారు. కొత్త విధానంతో పోలీసు, అంబులెన్స్, అగ్నిమాపక సహా ఇతర అత్యవసర సేవలు ఒకే వేదికపైకి వస్తాయి. రోడ్డు ప్రమాదాలు, దోపిడీలు, గొడవలు, మహిళలపై వేధింపుల వంటి అత్యవసర పరిస్థితుల్లో 112కు కాల్ చేస్తే వెంటనే స్పందన లభించేలా వ్యవస్థను రూపొందించినట్లు డీజీపీ తెలిపారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి కాల్స్‌ను పర్యవేక్షిస్తారు. 112కు ఫోన్ వచ్చిన వెంటనే కాలర్ వివరాలు, లొకేషన్‌ను గుర్తించి సమీప పోలీస్ స్టేషన్, అగ్నిమాపక సిబ్బంది, అవసరమైన బృందాలకు సమాచారం పంపిస్తారు. దీంతో సహాయక చర్యలు మరింత వేగంగా ప్రారంభమవుతాయని అధికారులు చెబుతున్నారు. డయల్ 112 సేవలు రోజుకు 24 గంటలు, ఏడాది పొడవునా అందుబాటులో ఉంటాయి. భవిష్యత్తులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను మరింత విస్తృతంగా వినియోగించి అత్యవసర సేవల సామర్థ్యాన్ని పెంచాలని తెలంగాణ పోలీస్ శాఖ లక్ష్యంగా పెట్టుకున్నట్లు డీజీపీ వెల్లడించారు.

# తుమ్మిడిహెట్టికి అనుమతులు ఇప్పించండి..

మొదటి పేజీ తరువాయి

150 మీటర్లకు పెంచినా ముంపు 1000 హెక్టార్లలోపు ఉంటుందని తెలిపారు. తుమ్మిడిహెట్టి నిర్మాణంతో ఎత్తిపోతల ఖర్చు లేకుండా గ్రావిటీతో నీటి సరఫరాకు అవకాశం ఉంటుందని వివరించారు. కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం భేటీ అయ్యారు. ఈ భేటీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీలు, ఢిల్లీలోని తెలంగాణ భవన్ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి జితేందర్ రెడ్డి పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీలో పర్యటిస్తున్నారు. బుధవారం పలువురు కేంద్రమంత్రులను సీఎం కలవనున్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి షెడ్యూల్ బిజీబిజీగా ఉంది. కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్‌తో.. సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. ఈ సమావేశంలో తెలంగాణ అభివృద్ధి గురించి పలు అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో ప్రాజెక్టులు, రహదారులకు శాఖాపరమైన అనుమతులపై కేంద్రమంత్రికి వినతిపత్రం ఇచ్చారు. పాలమూరు-రంగారెడ్డి, సీతమ్మ సాగర్, ఎస్ఆర్వీ ఆర్ డిండి, గౌరవెల్లి ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు ఇవ్వాలని సీఎం విజ్ఞప్తి చేశారు. ఈ భేటీలో తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీలు పాల్గొన్నారు. ఇకపోతే ప్రధాని మోదీని తిడితే భాజపా రాష్ట్రాల్లో ఒక్క కేసు అయినా పెట్టారా..? అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ప్రధానిని దూషిస్తే తమ ప్రభుత్వం కేసు నమోదు చేసిందని చెప్పారు. దిల్లీ పర్యటనలో ఉన్న సీఎం మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. ఒక డీఎస్పీని బదిలీ చేశారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అంటున్నారని.. అధికారిని బదిలీ చేయడం ప్రభుత్వానికి ఉన్న అధికారమని పేర్కొన్నారు. తన పరిధిలో ఉంది కాబట్టే బదిలీ చేశానని చెప్పారు. భాజపా నేతలు కూడా అసభ్యంగా దూషిస్తున్నారని సీఎం విమర్శించారు. కాక్రోచ్ జనతా పార్టీని, విద్యార్థులను అంతకంటే ఎక్కువే దూషించారని పేర్కొన్నారు.

# డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో ఏపీ యువత భాగస్వామ్యం

మొదటి పేజీ తరువాయి

సాంకేతిక పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు నాణ్యమైన ఉపాధిని సృష్టించడం, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న ప్రతిభను అభివృద్ధి చేయడం, ఏపీ యువత ప్రపంచ డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో భాగమయ్యేలా చేసే ఒక సంపూర్ణ పర్యావరణ వ్యవస్థను నిర్మించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అన్నారు. ఆంధ్రప్రదేశ్ పట్ల ఐబీఎం చూపుతున్న నిరంతర నిబద్ధతను స్వాగతిస్తున్నామని చెప్పారు. ఏఐ, డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ కోసం విశాఖపట్నాన్ని భారతదేశంలోని అగ్రగామి కేంద్రాలలో ఒకటిగా తీర్చిదిద్దడానికి ఐబీఎంతో కలిసి పనిచేయడానికి ఎదురు చూస్తున్నామని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా కన్సల్టింగ్ సేవలు, ఏఐ ఫస్ట్ ట్రాన్స్‌ఫర్మేషన్ ప్రాజెక్టులకు మద్దతుగా ఐబీఎం కన్సల్టింగ్ ఫ్యూచర్‌నౌ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. భారతదేశ సాంకేతిక ఆవిష్కరణలు, ప్రతిభావంతులైన మానవ వనరుల అభివృద్ధిపై సంస్థ కొనసాగిస్తున్న పెట్టుబడులకు ఇది మరో కీలక ముందడుగు కానుంది. ఈ సెంటర్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఖాతాదారులకు కన్సల్టింగ్, సాంకేతిక సేవలను అందించనుంది. ఇందులో కృత్రిమ మేధస్సు, హైబ్రిడ్ క్లౌడ్, సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్, డేటా అండ్ అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ, ఎంటర్‌ప్రైజ్ ట్రాన్స్‌ఫర్మేషన్ వంటి కీలక రంగాల్లో సేవలు అందించనున్నారు. అదేవిధంగా ఏఐ ఆధారిత క్లౌడ్ ట్రాన్స్‌ఫర్మేషన్, ఎ÷-లాట్‌ఫార్మ్ ఇంజనీరింగ్, సర్వీస్ ఇంటిగ్రేషన్, క్వాలిటీ ఇంజనీరింగ్, యూజర్ ఎక్స్‌పీరియన్స్ సేవలకు ఐబీఎం కన్సల్టింగ్ ఫ్యూచర్‌నౌ సెంటర్ ప్రధాన కేంద్రంగా పనిచేయనుంది.

# విశాఖలో పీవీ సింధు అకాడమీకి శంకుస్థాపన

**అమరావతి,మన జనప్రగతి ఆగస్టు 05:**

ఒలింపిక్ పతకాలను అథ్లెట్లు గెలుస్తారని, కానీ ఆ ఒలింపిక్ కలలను సాకారం చేసేది అకాడమీలేనని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. పీవీ సింధు అకాడమీ అలాంటి ఛాంపియన్లను తయారుచేసే గొప్ప సంస్థగా ఎదుగుతుందని ఆయన ఆకాంక్షించారు. బుధవారం విశాఖపట్నంలో 'పీవీ సింధు సెంటర్ ఫర్ స్పోర్ట్స్ ఎక్సలెన్స్' శంకుస్థాపన కార్యక్రమంలో లోకేశ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ అకాడమీ కేవలం ఒక భవనం కాదని, భావి భారత ఛాంపియన్లకు పునాది అని ఆయన అభివర్ణించారు. ఈ అకాడమీ ఏర్పాటు వెనుక ఉన్న స్ఫూర్తిదాయక నేపథ్యాన్ని లోకేశ్ వివరించారు. "పీవీ సింధు తన హృదయానికి దగ్గరైన ఒక కలతో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. ఒక బ్యాడ్మింటన్ అకాడమీ నిర్మించాలనే తన ఆశయాన్ని పంచుకున్నారు. కానీ, మన ముఖ్యమంత్రి ఎప్పుడూ ఉన్నదాని కంటే గొప్పగా ఆలోచించమని సవాల్ విసురుతారు. ఆయన సింధుతో 'కేవలం బ్యాడ్మింటనే ఎందుకు? అంతకు మించి ఆలోచించు. వివిధ క్రీడల్లో నైపుణ్యం ఉన్న పిల్లలందరికీ శిక్షణ ఇచ్చే ఒక సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నిర్మించు' అని ప్రోత్సహించారు. ఈ రోజు మనం చూస్తున్న ఈ బృహత్ కార్యం ఆ దార్శనికతకు ప్రతిరూపం" అని లోకేశ్ తెలిపారు. ఇది కేవలం ఒక సౌకర్యం నిర్మించడం కాదని, ఒక వారసత్వాన్ని నిర్మించడం అని ఆయన అన్నారు.

ప్రభుత్వ విధానాలను వివరిస్తూ, చదువుతో పాటు క్రీడలకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని లోకేశ్ స్పష్టం చేశారు. "తరగతి గది జ్ఞానాన్ని నిర్మిస్తే, క్రీడా మైదానం వ్యక్తిత్వాన్ని నిర్మిస్తుంది. అందుకే రాష్ట్రంలోని పాఠశాలల్లో శనివారాలను 'నో బ్యాగ్ డే'గా ప్రకటించాం. విద్యార్థులకు నచ్చిన క్రీడను ఎంచుకునే స్వేచ్ఛ ఇచ్చి, వారికి అవసరమైన క్రీడా పరికరాలను అందిస్తున్నాం" అని తెలిపారు. క్రీడలు క్రమశిక్షణ, గౌరవం, ఓటమిని ఎదుర్కొనే ధైర్యాన్ని నేర్పుతాయని, అందుకే ప్రతి బిడ్డ ఒక క్రీడ ఆడాలని ఆయన అభిప్రాయపడ్డారు. హైదరాబాద్‌లో సైబర్ సిటీ నిర్మిస్తున్నప్పుడు చాలా మంది సందేహాలు వ్యక్తం చేశారని, కంప్యూటర్లు కడుపు నింపుతాయా అని ప్రశ్నించారని లోకేశ్ గుర్తుచేశారు. "కానీ ఆ ఒక్క భవనం హైదరాబాద్‌లో ఐటీ విప్లవానికి నాంది పలికింది. అదేవిధంగా, ఈ అకాడమీ కూడా ఆంధ్రప్రదేశ్ క్రీడా రంగంలో ఒక విప్లవాత్మక మార్పునకు ఉత్ప్రేరకంగా నిలుస్తుందని నేను గట్టిగా నమ్ముతున్నాను" అని లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ దత్తాత్రేయకు 18 నెలల గడువు విధిస్తూ, 2028 మే నాటికి రిబ్బన్ కటింగ్ ఉండాలని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌ను కేవలం గొప్ప విద్యార్థులు, పరిశ్రమలకే కాకుండా, గొప్ప క్రీడాకారులను తయారుచేసే గమ్యస్థానంగా మార్చడమే తమ కల అని లోకేశ్ అన్నారు. "ఈ అకాడమీ గేట్ల నుంచి ఒకనాడు ఆశతో అడుగుపెట్టిన చిన్నారి, కొన్నేళ్ల తర్వాత ఒలింపిక్ స్టేడియంలో మన మువ్వన్నెల జెండాను మోస్తుంది. ఆ ప్రయాణం ఇక్కడే ప్రారంభమైందని మనమందరం గుర్తుంచుకుంటాం. 'సింధు చేయగలిగితే, నేను కూడా చేయగలను' అని ప్రతి బిడ్డ నమ్మాలి" అని పిలుపునిచ్చారు. విశాఖను ఎంచుకున్నందుకు సింధుకు కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రభుత్వ పూర్తి మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.

# విశాఖ రూపురేఖలు మార్చే మాస్టర్ ప్లాన్..

మొదటి పేజీ తరువాయి

. ఈసందర్భంగా అధికారుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవడంతో పాటు ఆయన పలు సూచనలు చేశారు. వివిధ ప్రాజెక్టులను అనుసంధానించటం ద్వారా విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ ప్రగతి సాధించాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. నిధుల కన్వర్జెన్స్ ద్వారా వీఈఆర్ పరిధిలో అభివృద్ధి చేపట్టాలని సూచించారు. అవసరమైన మేరకు వీజీఎఫ్ స్కీంను అమలు చేయాలని తెలిపారు. ఈ సమీక్షకు సీఎస్ సాయిప్రసాద్, ఆర్థిక, పరిశ్రమలు, పురపాలక, అటవీ, ఇంధన, పర్యాటక శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ అభివృద్ధి ప్రణాళికలపై ముఖ్యమంత్రి బుధవారం రాష్ట్ర సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. వివిధ రంగాల్లో కీలకమైన ప్రాజెక్టుల ద్వారా రూ.9.50 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించేలా విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ ప్రాజెక్టు చేపట్టినట్లు తెలిపారు. రూ.3.50 నుంచి రూ.4 లక్షల కోట్ల మేర ప్రభుత్వ పెట్టుబడులు పెడుతున్నట్లు వెల్లడించారు. ప్రైవేట్ రంగం నుంచి రూ.5.30 లక్షల కోట్లు రాబట్టేలా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. బేసిటీ ప్రాజెక్ట్ యాంకర్ ప్రాజెక్టుగా పెట్టుకుని విశాఖపట్నం రీజియన్ అభివృద్ధి చేపట్టాలని ప్రభుత్వం ఆలోచిస్తోందని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. సూక్ష్మస్థాయి ప్రణాళిక ద్వారా విశాఖపట్నం రీజియన్ మొత్తం అభివృద్ధి చేయాలన్నదే వీఈఆర్ ప్రాజెక్టు లక్ష్యమని స్పష్టం చేశారు. వీఈఆర్ పరిధిలో ఉన్న ప్రతి ప్రాంతాన్ని, ప్రతి రంగాన్ని పరిగణనలోకి తీసుకుని అభివృద్ధి ప్రణాళికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఏఐ డేటా సెంటర్ల ఎకో సిస్టం, పోర్టు ఆధారిత పరిశ్రమలు, టూరిజం, హైడ్రోజన్, క్లీన్-టెక్ ఎనర్జీలపై దృష్టి సారించాలని అన్నారు. మూలపేట పోర్టు నుంచి రాజమహేంద్రవరం అఖండ గోదావరి ప్రాజెక్టు వరకూ వీఈఆర్ అభివృద్ధిలో భాగంగా ఉండాలని సీఎం సూచించారు. వివిధ రంగాల్లో కీలకమైన ప్రాజెక్టుల ద్వారా రూ. 9.50 లక్షల కోట్ల పెట్టుబడుల్ని ఆకర్షించేలా విశాఖ ఎకనామిక్ రీజియన్ ప్రాజెక్టు. రూ. 3.50-4 లక్షల కోట్ల మేర ప్రభుత్వ పెట్టుబడులు.. ప్రైవేట్ రంగం నుంచి రూ. 5.30 లక్షల కోట్లు రాబట్టేలా కార్యాచరణ. బేసిటీ ప్రాజెక్ట్ యాంకర్ ప్రాజెక్టుగా పెట్టుకుని విశాఖ రీజియన్ అభివృద్ధి చేపట్టాలని ప్రభుత్వ ఆలోచన. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. వీఈఆర్ పరిధిలో ఉన్న ప్రతి ప్రాంతాన్ని.. ప్రతి రంగాన్ని పరిగణనలోకి తీసుకుని అభివృద్ధి ప్రణాళికలను సిద్ధం చేయాలని సూచించారు. ఏఐ డేటా సెంటర్ల ఎకో సిస్టం, పోర్టు ఆధారిత పరిశ్రమలు, టూరిజం, హైడ్రోజన్, క్లీన్-టెక్ ఎనర్జీ ఉండాలన్నారు. మూలపేట పోర్టు నుంచి రాజమహేంద్రవరం అఖండ గోదావరి ప్రాజెక్టు వరకూ వీఈఆర్ అభివృద్ధిలో భాగంగా ఉండాలన్నారు. వివిధ ప్రాజెక్టులను అనుసంధానించటం ద్వారా విశాఖ ఎకనామిక్ రీజియన్ ప్రగతి సాధించాలని స్పష్టం చేశారు. నిధుల కన్వర్జ్గ÷న్స్ ద్వారా వీఈఆర్ పరిధిలో అభివృద్ధి చేపట్టాలని సూచించారు. అవసరమైన మేరకు వీజీఎఫ్ స్కీంను అమలు చేయాలన్నారు.

# మళ్లీ కీలక వడ్డీరేట్లను మార్చని ఆర్‌బీఐ

**రెపో రేటు 5.25 శాతంగానే కొనసాగించిన ఆర్‌బీఐ**

**ద్రవ్య విధానంలో తటస్థ వైఖరి**

**ఎస్‌డీఎఫ్ 5%, ఎంఎస్ఎఫ్, బ్యాంక్ రేటు 5.5%గా కొనసాగింపు**

**ప్రపంచ వాణిజ్య అనిశ్చితిపై ఆర్‌బీఐ ఆందోళన**

**దేశీయ ఆర్థిక వ్యవస్థ బలంగానే ఉందన్న ఆర్‌బీఐ**

**న్యూఢిల్లీ,మన జనప్రగతి ఆగస్టు 05:**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరోసారి కీలక వడ్డీ రేట్లలో ఎలాంటి మార్పులు చేయలేదు. ద్రవ్య విధాన కమిటీ (ఎంపీసీ) సమావేశం తర్వాత రెపో రేటును 5.25 శాతంగానే కొనసాగిస్తున్నట్టు ఆర్‌బీఐ ప్రకటించింది. అంతర్జాతీయ ఉద్రిక్తతలు, పెరుగుతున్న వాణిజ్య అనిశ్చితి దృష్ట్యా తటస్థ వైఖరినే కొనసాగిస్తున్నట్టు వెల్లడించింది.

రెపో రేటులో మార్పు లేకపోవడంతో ప్రస్తుతం ఉన్న హోమ్ లోన్, వాహన రుణం, వ్యక్తిగత రుణాల ఈఎంఐలు వెంటనే పెరగవు. కొత్త రుణాలపై కూడా బ్యాంకులు ప్రస్తుత వడ్డీ రేట్లనే కొనసాగించే అవకాశం ఉంది. ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాట్లాడుతూ.. అమెరికా కొత్త సుంకాలు విధించడం వల్ల ప్రపంచ వాణిజ్య పరిస్థితుల్లో అనిశ్చితి కొనసాగుతోందన్నారు. పశ్చిమాసియా సంక్షోభం ప్రభావంతో ముడి చమురు ధరలు, ఆర్థిక మార్కెట్లు ఇంకా ఒడుదొడుకులకు లోనవుతున్నాయని చెప్పారు. స్టాండింగ్ డిపాజిట్ ఫెసిలిటీ (ఎస్‌డీఎఫ్) రేటును 5 శాతంగానే కొనసాగించారు. మార్జినల్ స్టాండింగ్ ఫెసిలిటీ (ఎంఎస్ఎఫ్) రేటు, బ్యాంక్ రేటును 5.5 శాతంగా యథాతథంగా ఉంచారు. ద్రవ్యోల్బణం ఇటీవల కొంత పెరిగినా ఆర్‌బీఐ నిర్దేశించిన పరిమితుల్లోనే ఉందని గవర్నర్ తెలిపారు. ముడి చమురు ధరల పెరుగుదల, రూపాయి మారకపు విలువలో మార్పులు, పశ్చిమాసియా పరిణామాలు ఆర్‌బీఐ నిర్ణయాలపై ప్రభావం చూపుతున్న ప్రధాన అంశాలుగా పేర్కొన్నారు. మరోవైపు దేశీయ ఆర్థిక వ్యవస్థ బలంగానే ఉందని ఆర్‌బీఐ అభిప్రాయపడింది. వృద్ధి రేటులో ఊపు కొనసాగడం, సానుకూల వర్షపాతం, విదేశీ పెట్టుబడుల ప్రవాహం ఆర్థిక వ్యవస్థకు మద్దతుగా నిలుస్తున్నాయని వెల్లడించింది. అయితే కొన్ని రంగాల్లో ప్రారంభ దశ ఒత్తిడి కనిపిస్తోందని సంజయ్ మల్హోత్రా అన్నారు. ద్రవ్యోల్బణం, ఆర్థిక వృద్ధి అంచనాల చుట్టూ ఇంకా గణనీయమైన ప్రమాదాలు పొంచి ఉన్నాయని వ్యాఖ్యానించారు. జూన్‌లో జరిగిన గత ఎంపీసీ సమావేశంలో కూడా రెపో రేటును 5.25 శాతంగానే కొనసాగించారు. అదే సమావేశంలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి దేశ జీడీపీ వృద్ధి అంచనాను 6.9 శాతం నుంచి 6.6 శాతానికి ఆర్‌బీఐ తగ్గించింది. ప్రపంచ అనిశ్చితి, భౌగోళిక ఉద్రిక్తతలు, సరఫరా వ్యవస్థలో అంతరాయాలు, ఇంధన ధరల పెరుగుదల ఇందుకు కారణాలని అప్పట్లో పేర్కొంది.

మనజనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
06- 08 - 2026

# రోడ్డు ప్రమాదం చూసి మహిళ స్పృహ తప్పి కుప్పకూలింది..

**● హుటాహుటిన కడప రిమ్స్‌కు తరలింపు**



**సిద్ధవటం మన జనప్రగతి ఆగస్టు 05:** –కడపచెన్నై జాతీయ రహదారిపై మిట్టపల్లి గ్రామ సమీపంలో బుధవారం రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనను చూసి ఓ మహిళ స్పృహ తప్పి రోడ్డుపై కుప్పకూలింది. స్థానికులు వెంటనే స్పందించి 108 అంబులెన్స్‌లో ఆమెను మెరుగైన చికిత్స కోసం కడప రిమ్స్‌కు తరలించారు. పోలీసులు, స్థానికుల వివరాల మేరకు.. ఒంటిమిట్ట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన రాయుడు, పాలమ్మ దంపతులు ద్విచక్ర వాహనంపై కడపకు వెళ్తుండగా, ఎదురుగా రెండు బైక్‌లు ఢీకొన్న ఘటనను ప్రత్యక్షంగా చూశారు. ఈ ఘటనతో తీవ్ర ఆందోళనకు గురైన పాలమ్మ ఒక్కసారిగా స్పృహ తప్పి హైవేపై పడిపోయింది. సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది ఆమెకు ప్రాథమిక చికిత్స అందించి కడప రిమ్స్‌కు తరలించారు. కాగా, ఢీకొన్న రెండు ద్విచక్ర వాహనాలపై ప్రయాణిస్తున్న వారికి ఎలాంటి గాయాలు కాలేదని స్థానికులు తెలిపారు.

# ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

**- తల్లిపాల ప్రాముఖ్యతపై తల్లులకు అవగాహన**



**దేవనకొండ మన జనప్రగతి ఆగస్టు 05:** – దేవనకొండ మండలంలోని అలరుదిన్నె గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో బాలల అభివృద్ధి ప్రాజెక్టు అధికారి మద్దమ్మ ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా తల్లులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యతపై వివరించారు. శిశువు జన్మించిన గంటలోపే ముర్రుపాలు పట్టించాలని, తొలి ఆరు నెలల వరకు శిశువుకు కేవలం తల్లిపాలనే అందించాలని సూచించారు. ఆరు నెలలు పూర్తయిన తర్వాత తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారాన్ని ప్రారంభించాలని తెలిపారు. శిశువుకు రెండు సంవత్సరాలు నిండే వరకు తల్లిపాలను కొనసాగించడం వల్ల శిశువు ఆరోగ్యంగా ఎదగడంతో పాటు వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ పర్యవేక్షకురాలు, అంగన్‌వాడీ కార్యకర్త లక్ష్మి, ఇతర అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, తల్లులు పాల్గొన్నారు.

# వైవీయూ ఎన్ఎన్ఎస్ కోఆర్డినేటర్ సుభోష్ చంద్రబోస్ బాధ్యతల స్వీకరణ



**కడప మన జనప్రగతి ఆగస్టు 05:** – యోగివేమన విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) సమన్వయకర్తగా సుభోష్ చంద్ర బుధ వారం ఎన్ఎస్ఎస్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. పూర్వపు సమన్వయకర్త ఆచార్య వెంకటరామిరెడ్డి బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా సుభోష్ మాట్లాడుతూ అన్నమయ్య, కడప జిల్లాల్లో కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ యూనిట్లు మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానన్నారు. ప్రతి కళాశాలలోవిద్యార్థుల్లో సేవా గుణాన్ని పెంపొందించేందుకు శక్తి వంచన లేకుండా ప్రయత్నిస్తానన్నారు. వాలంటీర్ల సేవలు సమాజానికి ఉపయోగపడేలా చూస్తామన్నారు. సమన్వయకర్తగా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా సుభోష్ ను విశ్వవిద్యాలయ బోధన బోధనేతర సిబ్బంది అభినందించారు.

# ట్రాన్స్‌జెండర్లకు సంక్షేమ సేవలను ఒకేచోట అందించేలా ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి.



**కర్నూలు బ్యూరో మన జనప్రగతి ఆగస్టు 05:** –జిల్లాలో ట్రాన్స్‌జెండర్ ల సంక్షేమం కోసం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి, వారికి అవసరమైన సంక్షేమ సేవలు ఒకేచోట అందేలా మంగళవారం, బుధవారం, గురువారం రోజులలో సునయన ఆడిటోరియంలో ప్రత్యేక మెగా శిబిరాలు (మాసివ్ క్యాంపులు) నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లో ట్రాన్స్‌జెండర్లకు సంబంధించిన సంక్షేమ కార్యక్రమాల అమలుపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ట్రాన్స్‌జెండర్ల కోసం నిర్వహించే ప్రత్యేక శిబిరాల్లో పౌర సరఫరాల శాఖ ద్వారా రేషన్ కార్డులకు సంబంధించిన సేవలు, గృహ నిర్మాణ శాఖ ద్వారా గృహాల దరఖాస్తుల పరిశీలన, ఇతర సంబంధిత శాఖల ద్వారా అవసరమైన సేవలు అందించాలని కలెక్టర్ తెలిపారు. ట్రాన్స్‌జెండర్ల అవసరాలను అక్కడికక్కడే నమోదు చేసి, శాఖల వారీగా తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ట్రాన్స్‌జెండర్ల స్వయం సహాయక సంఘాల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ట్రాన్స్‌జెండర్ లకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన వన్-స్టాప్ సెంటర్‌ను సమర్థవంతంగా వినియోగించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వైద్య అధికారులను ఆదేశించారు. గృహాలు అవసరమైన ట్రాన్స్‌జెండర్ల పూర్తి వివరాలతో కూడిన జాబితాను వెంటనే సిద్ధం చేసి హౌసింగ్ పిడి కి అందజేయాలని కలెక్టర్ విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులను ఆదేశించారు. ట్రాన్స్‌జెండర్లకు సంబంధించిన అంశాలను ప్రాధాన్యతతో తీసుకుని సమర్థవంతంగా పరిష్కరించాలన్నారు. ట్రాన్స్‌జెండర్ లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సేవలు సులభంగా అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు రయిస్ ఫాతిమా, డిఎమ్ హెచ్ఓ డా.కామేశ్వర ప్రసాద్, డిసిహెచ్ఎస్ డా.జాఫ్రుల్లా, మెప్మా పిడి శ్రీనివాసులు, స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు అధికారి భాస్కర్ నాయుడు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్యం అందడమే ప్రభుత్వం ప్రధాన లక్ష్యం..

## త్వరలోనే ఓపీ రద్దీ, ఇతర సమస్యలకు శాశ్వత పరిష్కారం..

## జీజీహెచ్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన జిల్లా కలెక్టర్..



**కాకినాడ మన జనప్రగతి ఆగస్టు 05:** కాకినాడ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో (జీజీహెచ్) ఓపీ కౌంటర్ల వద్ద సాధారణం కంటే ఎక్కువ సమయం పడుతుందనే ఫిర్యాదుల నేపథ్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ ఎం.ఎస్. హరేంధిర ప్రసాద్ స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఆసుపత్రి వైద్య అధికారుల తో కలిసి జిల్లా కలెక్టర్ ఆసుపత్రి లోని యూరాలజీ, జనరల్ మెడిసిన్, పల్మనాలజీ, ఓపీ ల్యాబ్, ఎక్స్-రే మిషన్, డ్రగ్స్ స్టోరేజ్, ఫార్మసీ డిస్పెన్సరీ, ఆర్థో ఓపీ, సర్జరీ ఓపీలలో ప్రజలకు అందుతున్న వైద్య సేవల వివరాలను నేరుగా పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసు కున్నారు. వివిధ వైద్య సేవల నిమిత్తం ఆసుపత్రికి వచ్చిన ప్రజలతో కలెక్టర్ నేరుగా మాట్లాడి అందుతున్న సేవలు, వసతులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ.. కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి కి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందడమే తమ ప్రధాన ధ్యేయంగా పని చేయడం జరుగుతుందని తెలిపారు. జీజీహెచ్ కు సంబంధించి సర్జికల్ ఓపీ, ఆర్థో ఓపీ, జనరల్ మెడిసిన్ ఓపీ విభాగాలలో ఎక్కువగా రద్దీ ఉన్నట్లు గుర్తించామన్నారు. ఇక్కడ ప్రధానంగా రెండు సమస్యలు ఉన్నట్లు గుర్తించామని, ఒకటి ఉన్న స్థలం ఇరుకుగా ఉండటం, రెండవది పేషెంట్స్ ఉదయం సమయంలోనే ఎక్కువ రావడం అని జిల్లా కలెక్టర్ తెలిపారు ..ఈ రెండు అంశాల వల్ల ఎక్కువ సమయంతో పాటు రద్దీ సమస్య ఏర్పడుతోందని, దీన్ని సమస్యలకు శాశ్వతంగా పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రధానం గా సాఫ్ట్‌వేర్ లో సర్వర్ సమస్యల వల్ల కొన్ని లోపాలు ఉన్నట్లు గుర్తించా మని వాటిని రాష్ట్ర స్థాయికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వెల్లడించారు. మందుల పంపిణీకి సంబంధించి తగినన్ని కౌంటర్లు ఏర్పాటు చేసినప్పటికీ, సర్వర్ ఇష్యూ వల్ల ఆలస్యం జరుగుతోందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆ సర్వర్ సమస్యను వెంటనే పరిష్కరించి ఎటువంటి ఇబ్బందులు లేకుండా మందుల సరఫరా చేసేందుకు సిబ్బంది కృషి చేయాలన్నారు. అలాగే ఓపీ ఫార్మసీ దగ్గర అవసరమైన కంప్యూటర్లు త్వరలోనే కొనుగోలు చేసి అందు బాటులోకి తీసుకు రానున్నట్లు జిల్లా కలెక్టర్ వివరించారు. జీజీహెచ్ లో సమస్యలకు శాశ్వత పరిష్కారానికి గౌరవ ఆరోగ్య శాఖ మంత్రి వర్యుల సహకారంతో కొత్త ఓపీ బ్లాక్ శాంక్షన్ అయిందని, దానికి సంబంధించిన ప్రతిపాదన లు తయారు చేసి రాష్ట్ర స్థాయికి పంపామని, త్వరలోనే టెండర్లు ప్రక్రియ ప్రారంభం అవుతుందని తెలిపారు. వచ్చే నెలలోనే దీనికి శంఖస్థాపన కార్య క్రమం కూడాచేపట్టనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. తాత్కాలికంగా సమస్యను పరిష్కరించడానికి అదనపు సీటింగ్ ఏరియాతో పాటు సక్రమమైన టోకెన్ విధానాన్ని పాటించాలని జీజీహెచ్ వైద్యాధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రాబోయే కొన్ని వారాల్లో ఈ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మందుల సరఫరా, సజావుగా ఓపీ సేవలు జరిగేలా అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.లావణ్య కుమారి, అసిస్టెంట్ సూపరింటెండెంట్ డా.శ్రీనివాసన్, అడ్మినిస్ట్రేటర్ ఎన్.శ్రీధర్, సీఎస్ఆర్ఎంఓ డా. మెహర్, నర్సింగ్ అధికారులు, ఇతర జీజీహెచ్ సిబ్బంది పాల్గొన్నారు.

# చౌరస్తా రద్దీకి బైపాస్‌తో విముక్తి.

**● రూ.1.55 కోట్లతో నూతన బైపాస్ రహదారి నిర్మాణం ● ప్రారంభించిన రాష్ట్ర మంత్రి టీ.జీ.భరత్.**



**కర్నూలు బ్యూరో మన జనప్రగతి ఆగస్ట్ 05:** – నగరంలోని బళ్ళారి చౌరస్తా వద్ద ట్రాఫిక్ రద్దీని తగ్గించి, వాహనదారులకు సౌకర్యవంతమైన రాకపోకలు కల్పించాలనే లక్ష్యంతో నూతన బైపాస్ రహదారిని నిర్మించినట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టీ.జీ.భరత్ తెలిపారు. బుధవారం నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఏపీఎస్పీ 2వ బెటాలియన్ కమాండెంట్ దీపికా పాటిల్ తో కలిసి మంత్రి బైపాస్ రహదారిని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన అన్ని చర్యలను దశలవారీగా చేపడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే బుధవారపేట మెడికల్ కాలేజీ వద్ద మలుపు విస్తరణ పనులను విజయవంతంగా పూర్తి చేశామని, త్వరలో కిడ్స్ వరల్డ్ నుంచి కల్లూరు దర్వాజా వరకు రహదారి విస్తరణ పనులను ప్రారంభించనున్నట్లు తెలిపారు. హైదరాబాద్ వైపు నుంచి బస్టాండ్ వైపు వెళ్లే వాహనాలకు ప్రత్యామ్నాయ మార్గం కల్పించేందుకు బళ్ళారి చౌరస్తాలోని ఆంజనేయస్వామి ఆలయం వెనుక భాగంలో రూ.1.55 కోట్ల వ్యయంతో బైపాస్ రహదారిని నిర్మించినట్లు మంత్రి తెలిపారు. ఏపీఎస్పీ 2వ బెటాలియన్ అధికారులు, పోలీసు శాఖ సమన్వయంతో అవసరమైన అనుమతులు త్వరితగతిన లభించాయని పేర్కొన్నారు. అనంతరం నగరపాలక సంస్థ పూర్తి స్థాయి నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ రహదారి నిర్మాణాన్ని విజయవంతంగా పూర్తి చేసిందన్నారు. రోజురోజుకూ పెరుగుతున్న వాహన రద్దీకి అనుగుణంగా ప్రత్యామ్నాయ మార్గాల అభివృద్ధి అత్యవసరమని, ఈ బైపాస్ రహదారి అందుబాటులోకి రావడంతో చౌరస్తా కూడలిలో ట్రాఫిక్ రద్దీని గణనీయంగా తగ్గడమే కాకుండా, ప్రజల ప్రయాణ సమయం కూడా ఆదా అవుతుందని మంత్రి పేర్కొన్నారు. కమిషనర్ చల్లా ఓబులేసు మాట్లాడుతూ చౌరస్తాలో ట్రాఫిక్ నియంత్రణకు ఇది తొలి కీలక అడుగు అని పేర్కొన్నారు. మంత్రి టీ.జీ. భరత్ చొరవతో పోలీసు శాఖ నుంచి అవసరమైన అనుమతులు త్వరితగతిన లభించాయని తెలిపారు. ఫిబ్రవరి నెలలో ప్రారంభమైన రహదారి నిర్మాణ పనులు పూర్తి నాణ్యతా ప్రమాణాలతో విజయవంతంగా పూర్తయ్యాయని పేర్కొన్నారు. ఈ రహదారి నిర్మాణంలో భాగంగా రెండు దుకాణాలను తొలగించి, వాటిని మరోచోట పునర్నిర్మించినట్లు తెలిపారు. అలాగే గోశాల, కాంపౌండ్ వాల్ నిర్మాణానికి సాధారణ నిధుల నుంచి రూ.69.50 లక్షలు వెచ్చించామని చెప్పారు. రహదారి, ఇరువైపులా డ్రైనేజీ కాలువ నిర్మాణానికి 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి రూ.85 లక్షలు వెచ్చించినట్లు కమిషనర్ వెల్లడించారు. కార్యక్రమంలో ఏపిఎస్పి బెటాలియన్ డిఎస్పీ మాహబూబ్ బాష, ఎస్ఈ రమణమూర్తి, ఏసిపి సిరిగిరి షబ్బం శాస్త్రి, ఎంఈలు మనోహర్ రెడ్డి, గిరిరాజ్, ఏఈ షాషవలి, తదితరులు పాల్గొన్నారు.

# 6 నుంచి 15 వరకు సీపీఐ పాదయాత్రలను జయప్రదం చేయండి

## సెప్టెంబర్ 1న చలో ఢిల్లీకి పిలుపు

## దేవనకొండలో వాల్ పోస్టర్ల ఆవిష్కరణ



**దేవనకొండ మన జనప్రగతి ఆగస్టు 05:** –కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందని, దేశంలో మార్పు అవసరమనే నినాదంతో భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) జాతీయ సమితి పిలుపు మేరకు ఆగస్టు 6 నుంచి 15వ తేదీ వరకు నిర్వహించే పాదయాత్రలను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే. మద్దిలేటి శెట్టి, సీపీఐ మండల కార్యదర్శి ఎం. నరసరావు పిలుపునిచ్చారు. బుధవారం దేవనకొండ తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో సెప్టెంబర్ 1న నిర్వహించనున్న చలో ఢిల్లీ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బీజేపీ పాలనలో మతాల పేరుతో ప్రజల మధ్య విభేదాలు సృష్టిస్తూ అభివృద్ధిని విస్మరించారని ఆరోపించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిని దేశద్రోహులుగా ముద్రవేసి నిర్బంధాలకు గురిచేస్తున్నారని విమర్శించారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తూ ప్రభుత్వం నియంతృత్వ ధోరణితో వ్యవహరిస్తోందని వారు ఆరోపించారు. దేశంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా పెరిగిందని, పరీక్షా ప్రశ్నపత్రాల లీకులతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు, ఆదివాసీలకు తగిన రక్షణ లేకుండా పోయిందని పేర్కొన్నారు. ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి మార్పు కోసం పోరాట స్ఫూర్తిని పెంపొందించాలనే లక్ష్యంతో ఆగస్టు 6 నుంచి 15వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా పాదయాత్రలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పాదయాత్రల్లో ప్రజలు, రైతులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఎల్‌నినో ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా ఆశించిన స్థాయిలో వర్షాలు కురవక పంటలు దెబ్బతిన్నాయని, రైతులు తీవ్ర నష్టాలతో అప్పుల పాలవుతున్నారని తెలిపారు. కర్నూలు జిల్లాను వెంటనే కరువు జిల్లాగా ప్రకటించి సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన ప్రతి రైతుకు రూ.50 వేల నష్టపరిహారం అందించాలని, రైతులు బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను పూర్తిగా మాఫీ చేయాలని కోరారు. రైతుల సమస్యల పరిష్కారాన్ని డిమాండ్ చేస్తూ ఈ నెల 18వ తేదీన వేలాది మంది రైతులతో కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించనున్నట్లు తెలిపారు. అలాగే సెప్టెంబర్ 1న నిర్వహించే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు తిమ్మప్ప, కొండప్ప, సీపీఐ మండల నాయకులు కృష్ణ, వీరాంజనేయులు, శ్రీనివాసులు, రామాంజనేయులు, రఫీ, లక్ష్మన్న, సుంకన్న, బజారే, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులకు బీమా, సబ్సిడీ, భృతిలో కీలక నిర్ణయాలు: మంత్రి అచ్చెన్నాయుడు



**అమరావతి, మన జనప్రగతి ఆగస్టు 05:** – మత్స్యకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. గత ప్రభుత్వం పెండింగ్‌లో ఉంచిన మత్స్యకారుల బీమా పరిహారాలను పూర్తిగా చెల్లించడంతో పాటు, బీమా పథకాన్ని విస్తరించి విద్యుత్ సబ్సిడీ, వేట నిషేధ కాల భృతిని గణనీయంగా పెంచామని పేర్కొన్నారు. 18 నుంచి 70 ఏళ్ల వరకు మత్స్యకారులను బీమా పరిధిలోకి తీసుకురావడంతో పాటు, లోతట్టు ప్రాంతాల మత్స్యకారులు, మత్స్యరంగ అనుబంధ కార్మికులకు కూడా పథకాన్ని విస్తరించామని తెలిపారు. విద్యుత్ సబ్సిడీని రూ.845 కోట్లకు పెంచడంతో పాటు, 2026-27లో రూ.1,150 కోట్ల సబ్సిడీ అందించేందుకు ప్రభుత్వం ప్రతిపాదించిందన్నారు. వేట నిషేధ కాల భృతిని 2025-26లో 1.21 లక్షల మంది మత్స్యకారులకు రూ.242.86 కోట్లు పంపిణీ చేశామని, 2026-27లో 1.34 లక్షల మందికి రూ.268.59 కోట్లు అందించనున్నట్లు వెల్లడించారు. మత్స్యకారుల సంక్షేమంపై వాస్తవాలతో చర్చకు సిద్ధమని, గత ప్రభుత్వ పనితీరును ప్రజలే పోల్చి చూడాలని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు.

మనజనప్రగతి

06- 08 - 2026

# అక్రమ ఇసుక రవాణాపై విజిలెన్స్ దాడులు..

● రెండు ట్రాక్టర్లు స్వాధీనం



**సిద్ధవటం మన జనప్రగతి ఆగస్టు 05:**–సిద్ధవటం పెన్నా నది పరిసరాల్లో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను కడప మైన్స్ అండ్ జియాలజీ విజిలెన్స్ స్క్వాడ్ బుధవారం స్వాధీనం చేసుకుంది. ట్రాక్టర్లను స్థానిక పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. విజిలెన్స్ అధికారులు మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ ఆదేశాల మేరకు ఆగస్టు నెలాఖరు వరకు పెన్నా నదిలో ఎలాంటి ఇసుక తవ్వకాలు చేపట్టరాదని స్పష్టం చేశారు. అక్రమ ఇసుక రవాణా జరుగుతోందన్న సమాచారంతో తనిఖీలు నిర్వహించి ట్రాక్టర్లను పట్టుకున్నట్లు తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు లేదా రవాణా చేపట్టిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ, అక్రమ ఇసుక రవాణాకు పాల్పడవద్దని అధికారులు సూచించారు.

# ప్రపంచ తల్లిపాల వారోత్సవంలో తల్లులకు అవగాహన



**ఆస్పరి మన జన ప్రగతి ఆగస్టు 05:**–ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఆస్పరి మండలం తంగరడోణ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లులకు అవగాహన సమావేశం నిర్వహించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తల్లిపాల ప్రాముఖ్యతపై వివరించారు.బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రుపాలు పట్టించాలని, తొలి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే అందించాలని సూచించారు.ఆరు నెలలు నిండిన తర్వాత తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారాన్ని ప్రారంభించాలని తెలిపారు. చిన్నారికి రెండు సంవత్సరాలు వచ్చే వరకు తల్లిపాలను కొనసాగించడం వల్ల శారీరక, మానసిక ఎదుగుదలకు ఎంతో మేలు జరుగుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎం, చిన్నారులు, తల్లులు, ఆయాలు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ లక్ష్యంగా మోడీ పాలన

- బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి ఆగస్టు 05:** మన దేశాన్ని అన్ని రంగాల్లో ప్రగతిపథంలో నడిపిస్తూ, 'వికసిత్ భారత్' లక్ష్యంగా గత 12 ఏళ్లుగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అద్భుతమైన పాలనందిస్తున్నారని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు.బుధవారం పులివెందుల బీజేపీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు యంగోల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన గాలి హరిప్రసాద్ మాట్లాడుతూదేశ రక్షణ, సార్వభౌమాధికారాన్ని మరింత బలోపేతం చేస్తూ ప్రధాని మోడీ అనేక విప్లవాత్మక సంస్కరణలు తెచ్చారని,భారత్‌ను ప్రపంచ దేశాలకు 'విశ్వగురువు'గా నిలిపేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారని కొనియాడారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తున్న తీరు అద్వితీయమని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎంతో ముందుచూపుతో రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వంతో కలిసి పనిచేస్తుండటం హర్షణీయమన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులంతా పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కోరారు.ఈ సమావేశంలో బీజేపీ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి, తిరుపాల్ రెడ్డి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు వాజపేయి,నాయకులు రాజశేఖర్,యుగంధర్, లక్ష్మయ్య,శివ నారాయణ, జయ కృష్ణ,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు పాలనలో వాతలు, కోతలు,ఎగవేతలే రాచమల్లు విమర్శలు



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి ఆగస్టు 05:**–రాష్ట్రంలో 26 నెలలుగా కొనసాగుతున్న చంద్రబాబు పాలన ప్రజలను తీవ్ర నిరాశకు గురిచేసిందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి విమర్శించారు. నిన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్వహించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌పై స్పందించిన ఆయన, ప్రభుత్వం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు.చంద్రబాబు పాలనలో అబద్ధాలు, అవినీతి, మోసం, వెన్నుపోటే అజెండాగా మారాయని రాచమల్లు విమర్శించారు. 26 నెలల పాలనలో రాష్ట్ర ప్రజలకు చేసిన మేలు ఏమిటో ముఖ్యమంత్రి చెప్పాలని డిమాండ్ చేశారు.సంక్షేమ పథకాల కోసం లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేశామని ప్రభుత్వం చెబుతుంటే, ప్రజలు మాత్రం తమకు ఎలాంటి సంక్షేమం అందలేదని చెబుతున్నారని అన్నారు. వాతలు, కోతలు, ఎగవేతలతో ప్రజలను మోసం చేసిన ప్రభుత్వం ఇదేనని విమర్శించారు.రాష్ట్రాన్ని రూ.3.65 లక్షల కోట్ల అప్పుల్లోకి నెట్టడం, ఆర్భాటపు ప్రకటనలు చేయడం, ప్రత్యర్థులపై తప్పుడు ఆరోపణలు చేయడంలో చంద్రబాబు ముందున్నారని ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు కొండంత హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత గోరంత కూడా అమలు చేయలేదని ఆరోపించారు.సంపద సృష్టించడం అంటే "సంతానాన్ని కనడం" అంటూ ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు ప్రజలను అవమానించేలా ఉన్నాయని రాచమల్లు అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను చెప్పిన విధంగానే అమలు చేశారా లేదా అనే విషయాన్ని ప్రజలు గమనించాలని సూచించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా ప్రజలకు రూ.1.31 లక్షల కోట్ల సంక్షేమాన్ని అందించారని పేర్కొన్నారు. డీబీటీ, నాన్-డీబీటీ ద్వారా ఎంత మేర నిధులు విడుదల చేశారో ప్రస్తుత ప్రభుత్వం స్పష్టంగా వెల్లడించడం లేదన్నారు. రూ.69 వేల కోట్ల సామాజిక పెన్షన్లను మాత్రమే గొప్పగా చెప్పుకోవడం సరైన విధానం కాదని విమర్శించారు.ఎన్నికల హామీలు మొదటి ఏడాది నుంచే అమలయ్యాయా లేదా అన్న అంశాన్ని ప్రజలు పరిశీలించాలని, జగన్ ప్రభుత్వం రెండేళ్లలో 8.89 కోట్ల మంది లబ్ధిదారులకు, 1.41 కోట్ల కుటుంబాలకు సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చిందని రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

# ఎల్-నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు శాస్త్రీయ పద్ధతులు పాటించాలి: డా.వి.సుమతి




**వీరబల్లి మన జనప్రగతి ఆగస్టు 05:** ఎల్-నినో ప్రభావంతో ఏర్పడుతున్న వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు రైతులు శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను అనుసరించాలని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధనా సంచాలకులు డా. వి. సుమతి సూచించారు.వీరబల్లి మండలం సానిపాయ గ్రామంలో వ్యవసాయ పరిశోధన స్థానం, కృషి విజ్ఞాన కేంద్రం, ఏరువాక కేంద్రం ఊటుకూరు ఆధ్వర్యంలో, వ్యవసాయ శాఖ సంయుక్త సహకారంతో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డా. సుమతి మాట్లాడుతూ ఎల్-నినో ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షపాతం లోటు నమోదవుతోందన్నారు.రైతులు తప్పనిసరిగా పంటల బీమా చేయించుకోవడంతో పాటు భూమిలో తేమను నిలుపుకునేందుకు మల్చింగ్ పద్ధతులు పాటించాలని సూచించారు. తక్కువ వర్షపాతం ఉన్న ప్రాంతాల్లో కంది, ఆముదం, కొర్ర వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని తెలిపారు. బిందు సేద్యం, డ్రిప్ ఇరిగేషన్ వంటి నీటి పొదుపు పద్ధతులను అవలంబించి, వర్షపు నీటిని వ్యవసాయ కుంటల్లో నిల్వ చేసుకోవాలని సూచించారు.టీడీపీ మండల అధ్యక్షుడు ఎం. భానుగోపాల్ రాజు మాట్లాడుతూ రైతులు ఈ-పంట నమోదు పూర్తి చేసుకుని పంటల బీమా ప్రయోజనాలు పొందాలని కోరారు. తిరుపతి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం సహాయ పరిశోధన సంచాలకులు డా. వి. చంద్రిక వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని, పశుగ్రాస కొరతను దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.వ్యవసాయ శాఖ ఉపసంచాలకులు డా. టి. వెంకటేశు మాట్లాడుతూ భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వినియోగించి, సేంద్రియ వ్యవసాయం, పంటల బీమాపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం శాస్త్రవేత్తల బృందం సానిపాయ గ్రామంలోని సజ్జ, వేరుశనగ పంటలను పరిశీలించి రైతులకు శాస్త్రీయ సలహాలు అందించింది. బెట్ట పరిస్థితులను తట్టుకునేందుకు 19:19:19 లేదా 13:0:45 ఒక శాతం ద్రావణాన్ని పిచికారీ చేయాలని సూచించారు.శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతు సేవా కేంద్రాల సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతు నేత రమేష్, 120 మందికి పైగా రైతులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే ప్రతి గడపకూ సంక్షేమం,అభివృద్ధి

● పులివెందుల నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి ఆగస్టు 05:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి ఇంటా సంక్షేమం,అభివృద్ధే లక్ష్యంగా పాలన సాగుతోందని పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) తెలిపారు.బుధవారం పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని కొత్త బస్టాండ్ వెనుక ఉన్న పీడబ్ల్యూసీ కాలనీలో ఇంటింటికీ తెలుగుదేశం (డోర్ టు డోర్) కార్యక్రమం వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి బీటెక్ రవి పాల్గొన్నారు.సమస్యల పరిష్కారానికి భరోసా కార్యక్రమంలో భాగంగా ఆయన కాలనీలోని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించారు.కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను స్థానికులకు వివరంగా తెలియజేశారు.స్థానిక సమస్యలు,ప్రజల అవసరాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.త్వరలోనే సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని ప్రజలకు స్పష్టమైన భరోసా ఇచ్చారు.ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమవుతూ వారి అభిప్రాయాలను,సమస్యలను తెలుసుకోవడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అని ప్రజలకు మరింత మెరుగైన సేవలందించడమే కూటమి ప్రభుత్వ ప్రాథమిక లక్ష్యం అని మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి ముఖ్య నాయకులు తూగుట్ల మధుసూదన్ రెడ్డి, అక్కులుగారి విజయ్ కుమార్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు అన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి,హజ్ & ఉర్దూ అకాడమీ డైరెక్టర్ మహబూబ్ బాషా, పుష్పనాథ్ రెడ్డి,ఓబుల్ రెడ్డిలతో పాటు భారీ సంఖ్యలో పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# నషా ముక్త్ భారత్... 10 కోట్ల సంతకాల మహోద్యమానికి బ్రహ్మకుమారీస్ పిలుపు




**కాకినాడ మన జనప్రగతి ఆగస్టు 05:**–ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో 'నషా ముక్త్ భారత్' కార్యక్రమంలో భాగంగా ఈ నెల 6వ తేదీ నుండి 20వ తేదీ వరకు "10 కోట్ల మందితో ప్రతిజ్ఞ మహోద్యమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భారత ప్రభుత్వంతో కలిసి ఉమ్మడిగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారు.యువత, విద్యార్థులు, తల్లిదండ్రులలో మత్తు పదార్థాల వ్యసనం ఎంత ప్రమాదకరంగా విస్తరిస్తోందో అవగాహన కల్పించడమే ఈ ఉద్యమం యొక్క ముఖ్య ఉద్దేశం. మత్తు పదార్థాల వ్యసనం నల్లపూచలా సమాజంలో పాకిపోతూ పిల్లల భవిష్యత్తును, జీవితాలను నాశనం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు.మత్తు పదార్థాల వల్ల సమాజం, రాష్ట్రం, దేశం తీవ్రంగా నష్టపోతున్నాయని, ప్రజల్లో ముందస్తు విజిబిలిటీ, చైతన్యం తీసుకురావడమే తమ ప్రాథమిక లక్ష్యమని పేర్కొన్నారు.పరిస్థితి చేయిదాటిపోక ముందే మేల్కొని మన పిల్లలను, సమాజాన్ని కాపాడుకోవాలని, లేకపోతే భవిష్యత్తులో ఏమీ చేయలేని పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు.సమాజ శ్రేయస్సు కోసం చేపడుతున్న ఈ 10 కోట్ల మందితో ప్రతిజ్ఞ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములై, ప్రతి ఒక్కరూ వారి స్నేహితులతో గాని బంధువులతో గాని ఒక్కొక్కరు 50 మందితో ప్రతిజ్ఞ చేయించాలని నషా ముక్త్ భారత్ నిర్మాణానికి సహకరించాలని కోరారు.

# స్వచ్ఛతకు ప్రాధాన్యం..దుకాణాల వద్ద అపరిశుభ్రత ఉంటే చర్యలు: డిప్యూటీ ఎంపీడీవో



**సిద్ధవటం మన జనప్రగతి ఆగస్టు 05:**–స్వచ్ఛతే లక్ష్యంగా సిద్ధవటం మండల కేంద్రంలోని ఎగువపేటలో పురాతన కోటకు వెళ్లే ప్రధాన రహదారి ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలు, ప్లాస్టిక్ వ్యర్థాలను హరిత రాయబారుల ద్వారా తొలగించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో మెహతాబ్ యాస్మిన్ మాట్లాడుతూ, పర్యాటకులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టామని తెలిపారు. ప్రధాన రహదారి వెంట ఉన్న దుకాణాల యజమానులు తమ దుకాణాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించాలని సూచించారు. దుకాణాల వద్ద చెత్త పేరుకుపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామానికి ప్రతిరోజూ వచ్చే గ్రీన్ అంబాసిడర్ వాహనంలోనే చెత్తను వేయాలని సూచించారు.విద్యుత్, తాగునీటి వంటి సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి పౌరుడి బాధ్యత అని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యాకోబ్, పారిశుద్ధ్య కార్మికులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# చదువుకున్న పాఠశాలకు పూర్వ విద్యార్థిని రూ.10,000 ఆర్థిక సాయం



**సింహాద్రిపురం మన జనప్రగతి ఆగస్టు 05:** సింహాద్రిపురం మండలం అంకాలమ్మ గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థిని భూమిరెడ్డి శైలజ తమ వంతుగా రూ 10,000/- ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ తాను చదువుకున్న పాఠశాల పురోగతికి సహాయం చేయాలనే కోరిక చాలా కాలంగా ఉండేదని అది నేటితో నెరవేరడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని హర్షం వ్యక్తం చేశారు.ప్రస్తుతం తాను సింహాద్రిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.విద్యార్థులు ఉపాధ్యాయులు బోధించే విషయాలను శ్రద్ధగా,ఇష్టపడి ఆకలింపు చేసుకోవాలని భవిష్యత్తులో ఉన్నత స్థానాలు అధిరోహించి, సమాజ శ్రేయస్సుకు తమ వంతుగా తోడ్పడాలని భూమిరెడ్డి శైలజ తెలియజేసారు.పాఠశాల అభివృద్ధికి విరాళం అందించిన శైలజ మేడమ్‌కి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వై.అరుణకుమారి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డకు రక్షాకవచం: ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి ఆగస్టు 05:** పులివెందుల ప్రాజెక్టు పరిధిలోని సీయోనిపురం సచివాలయం ఆధ్వర్యంలో 'తల్లిపాల వారోత్సవాల' సందర్భంగా బుధవారం గాంధీ నగర్ అంగన్వాడీ కేంద్రంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఆగస్టు 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలు జరుపుకునే కార్యక్రమంలో భాగంగా ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బి.రాజ్యలక్ష్మి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ షహనా ప్రత్యూషలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి మరియు డాక్టర్ షహనా ప్రత్యూష మాట్లాడుతూబిడ్డ పుట్టిన వెంటనే ఇచ్చే తల్లిపాలు (ముర్రుపాలు) బిడ్డకు వ్యాధి నిరోధక శక్తిని ప్రసాదించే మొదటి టీకా లాంటివి అని అందుకే బిడ్డ జన్మించిన గంటలోపే తప్పనిసరిగా ముర్రుపాలు పట్టించాలన్నారు.తొలి ఆరు నెలల వరకు బిడ్డకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని నీళ్లు కూడా పట్టకూడదు అని స్పష్టం చేశారు.తల్లిపాల ప్రాముఖ్యతను,పాలు పట్టే సరైన విధానాలను,బిడ్డ శారీరక,మానసిక ఎదుగుదలలో తల్లిపాలు ఏ విధంగా దోహదపడతాయో ఈ సందర్భంగా తల్లులకు వివరించారు.ఈ అవగాహన కార్యక్రమంలో ఏఎన్ఎం చంద్రకళ,ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు,స్థానిక గర్భిణులు,బాలింతలు మరియు చిన్న పిల్లల తల్లులు పాల్గొన్నారు.

మనజనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
06- 08 - 2026

# ఐదేళ్ల ఎమ్మెస్సీ కోర్సులో ప్రవేశానికి వైవియు దరఖాస్తులు



**కడప మన జనప్రగతి ఆగస్టు 05:**-ఇంటర్మీడియట్ ఎంపీసీ బైపీసీ ఉత్తీర్ణులైన విద్యార్థులు అర్హులుయోగి వేమన విశ్వవిద్యాలయం పోస్ట్ గ్రాడ్యుయేషన్ కళాశాలలో ఎమ్మెస్సీ ఎర్త్ సైన్స్ విభాగంలో ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ అప్లైడ్ జియాలజీ కోర్సు లో ప్రవేశాలు కల్పిస్తున్నట్లు ఆ శాఖ విభాగాధిపతి ప్రొఫెసర్ లక్ష్మీప్రసాద్ తెలిపారు. కోర్సులో ప్రవేశానికి ఇంటర్మీడియట్ ఎంపీసీ, బైపిసిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు అర్హులన్నారు.ఈ కోర్సుల్లో పట్టభద్రులైన వారికి మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ పరిధిలోనిఏపీ మైన్స్ అండ్ జియాలజీ శాఖలో టెక్నికల్ అసిస్టెంట్ రాయల్టీ ఇన్స్పెక్టర్, జియాలజిస్ట్ గా అర్హత పొందవచ్చన్నారు. ఇంకా ఏపీఎస్ఆర్ఏసీ, ఏపీ ఎస్ ఎమ్ డి సి , ఏపీ గ్రౌండ్ వాటర్ బోర్డ్ వంటి సంస్థలలో అవకాశాలు లభిస్తాయన్నారు. ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే లెక్చరర్ పోస్టులకు అర్హులన్నారు. సివిల్ ఇంజనీరింగ్ బ్రాంచ్లో లెక్చరర్గా, సెంట్రల్ గవర్నమెంట్ ఓ ఎన్ జి సి, జి ఏ ఐ ఎల్ , సెయిల్, కోల్ ఇండియా లిమిటెడ్, బిపిఎల్ , ఇస్రో తదితర సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు పొందవచ్చున్నారుఆసక్తిగల విద్యార్థులు ఈ నెల 24వ తేదీ లోపు ఓఏఎండీసీ వెబ్సైట్లో నమోదు చేసుకోవాలని తెలిపారు. రిజిస్ట్రేషన్, ఇతర సందేహాలకు 8985597928 88862673869985442196 సెల్ నెంబర్ ను సంప్రదించాలని కోరారు,

# స్వచ్ఛ పథం కార్యక్రమంలో భాగంగా చెన్నూరు గ్రామపంచాయతీలో విస్తృత పారిశుధ్య కార్యక్రమం

**- ఎంపీడీఓ బి.కిరణ్ మోహన్ రావు**




**చెన్నూరు మన జనప్రగతి ఆగస్టు 05:**-స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర లక్ష్య సాధనలో భాగంగా స్వచ్ఛ పథం కార్యక్రమాన్ని చెన్నూరు మండలంలోని చెన్నూరు గ్రామపంచాయతీలో బుధవారం విస్తృతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఎంపీడీఓ బి. కిరణ్ మోహన్ రావు పర్యవేక్షించగా, గ్రామపంచాయతీ పీడీఓలు, సిబ్బంది మరియు పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.కార్యక్రమంలో భాగంగా శివాలపల్లి హరిజనవాడలో దుర్గంధభరిత డ్రైనేజీ కాలువలను పూర్తిస్థాయిలో శుభ్రపరిచి, మురుగును తొలగించడం జరిగింది. అదేవిధంగా మైనారిటీ కాలనీలోని ప్రధాన మేజర్ డ్రైనేజీ కాలువను పరిశుభ్రం చేసి, నీటి ప్రవాహం సజావుగా కొనసాగేలా చర్యలు చేపట్టారు. రహదారుల వెంట పేరుకుపోయిన చెత్త, మురుగు, పిచ్చి మొక్కలు, ముళ్లపొదలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ బి. కిరణ్ మోహన్ రావు మాట్లాడుతూ, గ్రామాల పరిశుభ్రతను కాపాడడం ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజలు తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా గ్రామపంచాయతీ ద్వారా ఏర్పాటు చేసిన స్వచ్ఛ రథం ద్వారా చెత్తను అందించాలని సూచించారు. పరిశుభ్రమైన గ్రామాల నిర్మాణంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు మరియు పారిశుధ్య కార్మికులు సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా చెన్నూరు మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో పీడీఓల ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించబడి, కాలువల శుభ్రత, చెత్త దిబ్బల తొలగింపు, పిచ్చి మొక్కల నిర్మూలన, రహదారుల పరిశుభ్రత వంటి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. గ్రామాల్లో పరిశుభ్రతను నిరంతరం కొనసాగించేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో చెన్నూరు గ్రామపంచాయతీ అధికారి జగదీశ్వర్ రెడ్డి గ్రామపంచాయతీ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నాగరత్నమ్మ పెద్దకర్మకు హాజరైన ముక్కా రూపానందరెడ్డి

**- చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పణ**



**ఓబులవారిపల్లి మన జనప్రగతి ఆగస్టు 05:**-ఓబులవారిపల్లి మండలం మంగంపేట గ్రామానికి చెందిన కొరారి రమణ తల్లి కొరారి నాగరత్నమ్మ పెద్దకర్మ కార్యక్రమానికి టీడీపీ ఇన్‌చార్జి ముక్కా రూపానందరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగరత్నమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ టీడీపీ నాయకులు అన్నములగుండం చంద్రమోహన్, కల్లా చలపతి, గునిపాటి కిరణ్, గునిపాటి వేణు చరణ్, కూటమి నాయకులు, మంగంపేట గ్రామస్తులు పాల్గొన్నారు.

# 12 నుంచి జిల్లాలో ఎయిడ్స్ అవగాహన కార్యక్రమాలు




**మదనపల్లె, మన జనప్రగతి ఆగస్టు 05:**- అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 12 నుంచి అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా రెండు నెలలపాటు ఎయిడ్స్‌పై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మండలి అధికారి డాక్టర్ రాధిక తెలిపారు.డిశా ఆధ్వర్యంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ, హైరిస్క్ గ్రామాలు, కళాశాలలు తదితర ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చెప్పారు. హెచ్ఐవీ పరీక్షలు, కౌన్సెలింగ్, మందుల సరఫరా నిరంతరంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఉమ్మడి జిల్లాల ఎయిడ్స్ నియంత్రణ క్లస్టర్ ప్రోగ్రామ్ అధికారి వేంపల్లి భాస్కర్ మాట్లాడుతూ, ప్రైవేట్ ఆసుపత్రులు ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ, ముఖ్యంగా గర్భిణీలకు హెచ్ఐవీ పరీక్షలు, వైద్య సేవలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# ఎస్బీఐ కాలనీలో వీధి దీపాల సమస్య పరిష్కారం

**● ప్రజా సమస్యపై స్పందించిన మాజీ కౌన్సిలర్ కోడి రమణ**



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి ఆగస్టు 05:** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక ఎస్బీఐ కాలనీలో గత రెండు నెలలుగా వేధిస్తున్న వీధి దీపాల సమస్య ఎట్టకేలకు పరిష్కారమైంది.చీకట్లో కాలనీవాసులు పడుతున్న ఇబ్బందులను గమనించిన మాజీ కౌన్సిలర్ కోడి రమణ తక్షణమే స్పందించి,తన సొంత నిధులతో వీధి దీపాలు వెలిగేలా చర్యలు చేపట్టారు.అధికారులు పట్టించుకోకపోవడంతోకాలనీలో గత రెండు నెలలుగా వీధి దీపాలు వెలగకపోవడంతో రాత్రి వేళల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు తెలిపారు.ఈ విషయమై పలుమార్లు మున్సిపల్ అధికారులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయింది.దీంతో విసిగిపోయినకాలనీవాసులు ఇటీవల ఈ సమస్యను మాజీ కౌన్సిలర్ కోడి రమణ దృష్టికి తీసుకెళ్లారు.స్థానికుల విన్నపంపై వెంటనే స్పందించిన కోడి రమణ, సమస్య తీవ్రతను అర్థం చేసుకుని స్వయంగా చర్యలు చేపట్టారు.వెలగని వీధి దీపాలన్నింటికీ మరమ్మతులు చేయించి,కొత్తవి అమర్చి కాలనీలో వెలుగులు నింపారు.ప్రజల సమస్య పట్ల ఆయన చూపిన ఉదారతకు, దాతృత్వానికి ఎస్బీఐ కాలనీ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలపడంతో పాటు హర్షం వ్యక్తం చేశారు.

# వేంపల్లెలో నిబంధనలను ఉల్లంఘిస్తున్న బ్రాంది షాపులు

**తెల్లవారుజామున 5 గంటలకే తెరుస్తున్న బ్రాంది షాపులు.**

**చూసి నడనట్లు వ్యవహరిస్తున్న పోలీసు, ఎక్సైజ్ శాఖల అధికారులు.**

**పులివెందుల కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మూలం రెడ్డి ధ్రువకుమార్ రెడ్డి.**



**వేంపల్లె మన జనప్రగతి ఆగస్టు 05:**వేంపల్లె లోని బ్రాంది షాపులు నిబంధనలను ఉల్లంఘిస్తున్న ఎక్సైజ్ అధికారులు, పోలీసులు పట్టించుకోక పోవడం చాలా దారుణమని కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇన్‌చార్జ్ ( సమన్వయ కర్త )మూలం రెడ్డి ధ్రువకుమార్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బ్రాంది షాపులను ఉదయ 10 గంటలకు తెరిచి రాత్రి 10 గంటలకు మూసి వేయాలని నిబంధనలను పెట్టినప్పటికి వేంపల్లె లోని ఒక బ్రాంది షాపు కూడ నిబంధనలను పాటించడం లేదని అరోపించారు. తెల్లవారుజామున 5గంటలకు బ్రాంది షాపులు తెరిచి మద్యాన్ని విక్రయాలు చేస్తున్న ఎక్సైజ్ అధికారులు, పోలీసు అధికారులు చూసి చూడనట్లు ఉండడం గర్హనీయం అన్నారు. కూలీల రక్తాన్ని బ్రాంది షాపులు పీల్చు కోవడం సబబు కాదన్నారు. మాములు మత్తుల్లో ఎక్సైజ్ అధికారులు ఉండడంతోనే నిభంధనలను బ్రాంది షాపులు యాజమానులు యధ్ధేచ్ఛంగా విక్రయాలు చేయడం జరుగుతున్నట్లు తెలుస్తున్నదని తెలిపారు. పోలీసులు, ఎక్సైజ్ అధికారుల కన్నుల ముందే తెల్లవారుజామునే బ్రాంది షాపులు తెరుస్తున్న పట్టించుకోక పోవడం దారుణమని తెలిపారు. బ్రాంది షాపులు తెల్లవారుజామునే తెరవడం వలన మద్యానికి బానిస అయిన ప్రజలు కూలీ పనులకు కూడ వెళ్లకుండా బ్రాంది షాపుల వద్దకు వెళ్లి మద్యం సేవించి ఎక్కడ పడితే అక్కడ రోడ్లపై పడిపోవడం జరుగుతున్నదని తెలిపారు. మద్యం షాపులు నిబంధనల మేరకు ఉదయం 10 గంటలకు మాత్రమే తెరవాలని తెల్లవారుజామున తెరుస్తే మాత్రం బ్రాంది షాపులు వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. పోలీసు, ఎక్సైజ్ అధికారులు స్పందించి తెల్లవారుజామునే తెరుస్తున్న బ్రాంది షాపులపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

# పదోన్నతులు పొందిన స్వర్ణ గ్రామ కార్యాలయ సిబ్బందికి ఘన సన్మానం: ఎంపీడీఓ బి.కిరణ్ మోహన్ రావు



**చెన్నూరు మన జనప్రగతి ఆగస్టు 05:**-చెన్నూరు మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం చెన్నూరు మండలంలోని స్వర్ణ గ్రామ కార్యాలయ సిబ్బందికి అభినందన మరియు వీడ్కోలు సభ ఘనంగా నిర్వహించారు. ఇటీవల పదోన్నతులు పొంది ఇతర మండలాలకు బదిలీపై వెళ్తున్న ముగ్గురు సిబ్బందిని ఎంపీడీఓ శ్రీ బి. కిరణ్ మోహన్ రావు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఉప్పరపల్లి స్వర్ణ గ్రామ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న శ్రీ ఓబులేసు పిడిఓ గ్రేడ్-11 నుండి పిడిఓ గ్రేడ్-1గా పదోన్నతి పొంది సి.కె.దిన్నె మండలంలోని ఇపెంట గ్రామపంచాయతీకి, ఈశ్వర్ గ్రేడ్-వి నుండి గ్రేడ్-1ఎగా పదోన్నతి పొంది సి.కె.దిన్నె మండలంలోని బుసిరెడ్డిపల్లి గ్రామపంచాయతీకి, అలాగే శ్రీ సాగర్ గారు డిజిటల్ అసిస్టెంట్ ( డి ఎ ) నుండి పిడిఓ గ్రేడ్-ఎగా పదోన్నతి పొంది అట్లూరు మండలానికి నియమితులైన సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. వీరితో పాటు చెన్నూరు మేజర్ గ్రామపంచాయతీకి పిడిఓ (ఎఫ్ ఏ సి )గా రామమోహన్ రెడ్డి సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించడం జరిగినది. వీరందరి సేవలను కొనియాడుతూ సన్మానించారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ బి. కిరణ్ మోహన్ రావు మాట్లాడుతూ, పదోన్నతి అనేది ఉద్యోగ జీవితంలో కేవలం హోదా పెరగడం మాత్రమే కాకుండా బాధ్యతలు, నిబద్ధత మరియు ప్రజాసేవ పట్ల మరింత అంకితభావంతో పనిచేయాల్సిన అవకాశమని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను పారదర్శకంగా, సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. చెన్నూరు మండలంలో విధులు నిర్వహించిన సమయంలో అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ, కొత్త బాధ్యతల్లో కూడా అదే కృషి, నిజాయితీతో పనిచేసి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.పదోన్నతి పొందిన అధికారులు మాట్లాడుతూ, చెన్నూరు మండలంలో పనిచేసిన కాలంలో సహోద్యోగులు, ప్రజాప్రతినిధులు మరియు మండల అధికారుల నుంచి లభించిన సహకారాన్ని ఎప్పటికీ మరువలేమని, తమపై ఉంచిన నమ్మకాన్ని భవిష్యత్తులోనూ నిలబెట్టుకుంటామని తెలిపారు.అనంతరం సహోద్యోగులు పదోన్నతి పొందిన సిబ్బందికి పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు మండలంలోని స్వర్ణ గ్రామ కార్యాలయ డిజిటల్ అసిస్టెంట్లు పంచాయతీ కార్యదర్శులు, మండల కార్యాలయ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకుందాం

**- పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి మన జనప్రగతి ఆగస్టు 05:**-తెలంగాణ రాష్ట్ర సంస్కృతి ,సంప్రదాయాలకు ప్రతీక అయిన ఆషాఢ మాస బోనాల పర్వదినం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరుపున శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని 92 దేవాలయంలకు మంజురైన రూ.30,71,000/- ముప్పై లక్షల డెబ్బై ఒక వెయ్యి రూ,ల ఆర్థిక సహాయం ను ఈ ఓ సత్యనారాయణ ,మాజీ కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్ , ఉప్పలపాటి శ్రీకాంత్ , సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి ఆలయ ధర్మకర్తలకు అందజేశారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని మతాలను సమానంగా చూస్తున్నారు అని పీఏసీ చైర్మన్ గాంధీ అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ,కార్యకర్తలు, ఆలయ ధర్మ కర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజంపేట టీడీపీ సీనియర్ నాయకులు కుమార్ మాతృమూర్తి మృతి పట్ల ఎమ్మెల్సీ భూమిరెడ్డి సంతాపం



**రాజంపేట మన జనప్రగతి ఆగస్టు 05**:తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుల ఇడమాకుల కుమార్ మాతృమూర్తి అకాల మరణం పట్ల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని, సంతాపాన్ని వ్యక్తం చేశారు.బుధవారం రాజంపేట పట్టణంలోని ఇడమాకుల కుమార్ నివాసానికి చేరుకున్న ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి, మృతి చెందిన వారి చిత్రపటానికి పూలమాలలు వేసి అశ్రునయనాల మధ్య ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి,వారికి తన గాఢ సానుభూతిని తెలిపారు.మాతృమూర్తి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ లోటును తట్టుకునే ధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో రాజంపేట తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ చామర్తి జగన్మోహన్ రాజు గారితో పాటు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొని నివాళులర్పించారు.

# పొగాకు రైతుల సంక్షేమంపై జగన్‌కు మంత్రి అచ్చెన్నాయుడు బహిరంగ సవాల్



**అమరావతి, మన జనప్రగతి ఆగస్టు 05:**- పొగాకు రైతుల సంక్షేమంపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న ఆరోపణలు వాస్తవాలకు విరుద్ధమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు విమర్శించారు. వాస్తవాలు, గణాంకాలతో బహిరంగ చర్చకు రావాలని జగన్‌కు సవాల్ విసిరారు.టీడీపీ, కూటమి ప్రభుత్వాల హయాంలోనే పొగాకు రైతులకు అవసరమైన సమయంలో కొనుగోళ్లు, ఆర్థిక సహాయం అందించామని, గత ఏడాది బర్లీ పొగాకు కొనుగోలుకు రూ.280 కోట్లు వెచ్చించామని తెలిపారు. 2026లో అధిక ఉత్పత్తి కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు సుమారు 100 మిలియన్ కిలోల పొగాకుకు కిలోకు రూ.10 చొప్పున రూ.100 కోట్ల ఆర్థిక సహాయం అందిస్తున్నామని, ఈ పంపిణీ గురువారం నుంచి ప్రారంభమవుతుందని వెల్లడించారు.పొగాకు రైతుల సంక్షేమంపై గత ప్రభుత్వ పనితీరు, ప్రస్తుత కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యలపై ప్రజల ముందే చర్చకు సిద్ధమని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

మనజనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
06- 08 - 2026

# పేదల ఆరోగ్యానికి 'కూటమి' భరోసా

## ● రూ.24.53 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి




**పులివెందుల అర్బన్ మన జనప్రగతి ఆగస్టు 05:** పేద ప్రజల ఆరోగ్య సంరక్షణకు,అత్యవసర వైద్య సాయం అందించేందుకు కూటమి ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని శాసనమండలి సభ్యులు (ఎమ్మెల్సీ) భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి తెలిపారు.పులివెందుల పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో,ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్ ) కింద మంజూరైన ఆర్థక సాయం చెక్కులను ఆయన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా 33 మంది లబ్ధిదారులకు రూ.24.53 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలు అకస్మాత్తుగా వ్యాధుల బారిన పడి,వైద్య ఖర్చులకు ఇబ్బందులు పడే ఆపత్కాలంలో ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ ద్వారా కొండంత అండగా నిలుస్తోందని అన్నారు.రాష్ట్రంలో ప్రజారోగ్యానికి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని స్పష్టం చేశారు.ఈ పంపిణీ కార్యక్రమంలో స్థానిక నాయకులు,లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# బోలక్‌పూర్‌లో ఘనంగా బీరప్ప,అక్క మహంకాళి బోనాలు

## ● ఘనంగా కురుమ సంఘం ఆధ్వర్యంలో ఉత్సవాలు
## ● డప్పు చప్పుళ్లు,బోనాలతో వైభవంగా ఊరేగింపు




**సికింద్రాబాద్ మన జన ప్రగతి ఆగస్టు 05:–** బోలక్‌పూర్ డివిజన్ పరిధిలో కురుమ సంఘం ఆధ్వర్యంలో బీరప్ప, అక్క మహంకాళి బోనాల పండుగను అత్యంత వైభవంగా, నిర్వహించారు. కుల పెద్దలందరి ఆధ్వర్యంలో ఈ వేడుకలు కన్నుల పండుగగా సాగాయి.ఈ సందర్భంగా భక్తులు తొలుత బీరప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్క మహంకాళి అమ్మవారికి ఘనంగా బోనాలు సమర్పించారు. బీరప్ప ఆలయం నుంచి ప్రారంభమైన బోనాల ఊరేగింపు ప్రధాన వీధుల గుండా అక్క మహంకాళి గుడి వరకు కోలాహలంగా కొనసాగింది.సంప్రదాయ డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాలతో ఊరేగింపు మార్గమంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి, బీరప్ప స్వామికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు, కుల పెద్దలు, యువకులు మరియు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ఉత్సవాల అనంతరం భక్తులకు అమ్మవారి ప్రసాద వితరణ చేపట్టారు.

# మధ్యవర్తిత్వం 3.0 పై న్యాయవాదులకు ఓరియంటేషన్ కార్యక్రమము




**కర్నూలు బ్యూరో మన జనప్రగతి ఆగస్ట్ 05: –** సుప్రీం కోర్ట్ మధ్యవర్తిత్వ విభాగం ఆదేశాల మేరకు రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు బుధవారం దేశం కోసం మధ్యవర్తిత్వం 3.0 పై ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. మీడియటర్స్, ప్యానెల్ అడ్వకేట్ లకు, పారా లీగల్ వాలంటీర్స్, డివిజనల్ మేనేజర్స్, ఇన్సూరెన్స్ కంపెనీస్, బ్రాంచ్ మేనేజర్స్, ఫైనాన్సియల్ ఇన్స్టిట్యూషన్స్ మరియు మేనేజర్స్ చిట్ ఫండ్ కంపెనీస్ కు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యాలయం లో కార్యదర్శి మరియు జిల్లా మధ్యవర్తిత్వ సమన్వయకర్త బి. లీలా వెంకట శేషాద్రి అవగాహన కల్పించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీం కోర్ట్ ఆదేశాల ప్రకారం హైకోర్ట్ అన్నీ జిల్లా కోర్టుల్లో మధ్యవర్తిత్వం ద్వారా కేసులు పరిష్కరించాలని తీర్మానించిందన్నారు. ఇందులో భాగంగా ఈ నెల ఆగష్టు 1 నుంచి డిసెంబర్, 31 వరకు షెడ్యూల్ ప్రకారం మధ్యవర్తిత్వం 3.0– పై ముమ్మర ప్రచారాన్ని ఉమ్మడి జిల్లాలోని అన్ని కోర్టులో నిర్వహిస్తామని తెలిపారు. మధ్యవర్తిత్వం ద్వారా ఏ విధంగా కేసులు పరిష్కారం చేయాలని న్యాయవాదులకు అవగాహన కల్పించారు. న్యాయవాదులు కూడా తమ కక్షిదారులకు మీడియేషన్ పై అవగాహన కలిగించి వారి కేసులను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవాలని కోరారు. ఈ మధ్యవర్తిత్వం ద్వారా సత్వర పరిష్కారం ఖర్చు లేకుండా శాశ్వత పరిష్కారం కక్షి దారులకు లభిస్తుందని తెలిపారు. న్యాయ సేవ సదన్ నందు మీడియేషన్ కి సంబందించిన స్టాల్స్ కూడా నిర్వహించబడినది. ఈ కార్యక్రమములో తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో కళాశాలలు బంద్ విజయవంతం చేయాలి



**పత్తికొండ మన జనప్రగతి 05:** పత్తికొండ లో ఉన్నటువంటి పలు కాలేజీలు బంద్ ఎందుకునగా 6800 కోట్లు ఫీజు రియాంబర్స్ మెంట్ బకాయిలనువెంటనే విడుదల చెయ్యాలి డిగ్రీ తో సహా అన్నీ కోర్సులను ప్రవేశాలను తక్షణమే పూర్తి చెయ్యాలి సాంఘిక సంక్షేమ వసతి గృహలకు పక్క భావనలు నిర్మించాలి విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి జీవో నెంబర్ 77 రద్దు చెయ్యాలి పీజీ చదివే విద్యార్థులకు ఫీజు రియాంబర్స్ మెంట్ చెల్లించాలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక వసుతులను మెరుగుపరచాలి ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చెయ్యాలి జిల్లాకు ఒక ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చెయ్యాలి అని రాష్ట్ర శాఖ పిలుపు మేరకు విజయవంతం గా బంద్ చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ పవన్ కళ్యాణ్ అలాగే గణేష్ అశోక్ ప్రవీణ్ ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ హామీలు ఎక్కడ...?




**కడప మన జనప్రగతి ఆగస్టు 05: –** రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ సమస్యల పైన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మొండి వైఖరి వీడాలని మండలానికి ఒక పరిశ్రమ, ప్రతి ఏటా మెగా డీఎస్సీ, నాలుగు లక్షల ఉద్యోగాలు ఎప్పుడని అఖిలభారత యువజన సమాఖ్య నగర కార్యదర్శి సి.శివ నాగేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలైన నిరుద్యోగ యువతకు నెలకు 3000 నిరుద్యోగ భృతి అలాగే 18 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళకు ఆడబిడ్డ నిధి కింద ప్రతినెలా 1500 ఇస్తామని చెప్పి అధికారం చేపట్టిన తర్వాత ఇంతవరకు అమలు ఎందుకు చేయలేదు చెప్పాలన్నారు. యువగలం పాదయాత్ర లో ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ఖాళీ పోస్టులు భర్తీ చేస్తామని చెప్పి నిరుద్యోగులతో ఓట్లు వేయించుకొని గద్దెనెక్కిన తర్వాత నిరుద్యోగులను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న లెక్చరర్, ఉపాధ్యాయ, ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయడంలో జాప్యం వీడాలన్నారు. రెండు సంవత్సరాల కాలంలో ఒక్క డీఎస్సీ తప్ప ఇంకే పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉగాది సందర్భంగా వదిలిన జాబ్ క్యాలెండర్ లో పోలీసు,ఎస్సై పోస్టులు కేవలం 2,500 మాత్రమే చూపించడం జరిగిందన్నారు. 2022 తర్వాత ఇంతవరకు పోలీస్, ఎస్సై నోటిఫికేషన్ లేదని ఈ మధ్యలో నిరుద్యోగులు వేలల్లో చేరుకున్నారన్నారు. కనీసం 10వేల పోస్టులతో అయిన నోటిఫికేషన్ ఇస్తే ఉపయోగకరం ఉంటుందన్నారు. అంతే కాకుండా వయోభారం తో వయస్సు దాటి ఉద్యోగాలకు అనర్హులుగా మిగిలిపోయే వారి సంఖ్య ఎక్కువ అవుతుందన్నారు.సంవత్సరాల తరబడి కోచింగ్ సెంటర్లలో శిక్షణ తీసుకుంటూ ఉద్యోగాలు నోటిఫికేషన్లు రాక మానసిక ఒత్తిడితో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం ఖాళీగా ఉన్నటువంటి అన్ని పోస్టులతో నోటిఫికేషన్ విడుదల చేయాలని హెచ్చరించారు. వలసలకు నిలయమైన రాయలసీమలో పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగ సమస్యను పరిష్కారం చేస్తామని ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చి గాలికి వదిలేశారన్నారు. తక్షణమే రాయలసీమలో పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా నిరుద్యోగుల వలసలు, ఆత్మహత్యలు తగ్గుతాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు యశ్వంత్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు

# పాదయాత్రలు జయప్రదం చేయండి: పి.రామచంద్రయ్య


## - చలో ఢిల్లీ గోడ పత్రికలు విడుదల చేస్తున్న సిపిఐ నాయకులు



**పత్తికొండ మన జన ప్రగతి ఆగస్టు 05: –** తేదీకేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఈ నెల 6 నుండి 15 తేదీ వరకు సిపిఐ చేపట్టబోయే పాదయాత్రలను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.రామచంద్రయ్య పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక చదువుల రామయ్య భవనంలో చలో ఢిల్లీ గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ అధికారంలోకి రాకముందు ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారం చేపట్టారని, అధికారంలోకి వచ్చి 12 సంవత్సరాలు పూర్తయిన ఏ ఒక్క హామీని నెరవేర్చింది లేదన్నారు. బిజెపి ప్రభుత్వం మతాల పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతూ అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే వారిపై దాడులకు పాల్పడుతూ, దేశద్రోహులంటూ నిర్బంధాలకు గురి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సిపిఐ జాతీయ సమితి కార్యక్రమంలో భాగంగా మార్పు అవసరం అనే నినాదంతో పాదయాత్రలు, ప్రచార యాత్రలు చేపట్టి, ఈనెల 18న కలెక్టరేట్ ముట్టడి చేపడుతున్నట్లు తెలిపారు. రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గింపు, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, మహిళలకు రక్షణ చట్టం, విద్యా, వైద్యం అందుబాటులోకి తీసుకురావాలని కోరుతూ సెప్టెంబర్ 1న చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి పి. భీమ లింగప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు డి. రాజా సాహెబ్, మండల కార్యదర్శి యు. కారుమంచి, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా సమితి సభ్యులు కారన్న, పెద్ద ఈ రన్న, గిడ్డయ్య గౌడ్, నెట్టికంటయ్య, ప్రజా సంఘాల నాయకులు రంగన్న, జోహారాపురం కాశి, మాదన్న, గుండు భాష, ఖాన్, నాగరాజు, మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సంకల్ప దీక్ష విజయవంతం కోసం నేడు భారీ ర్యాలీ

## ● ఆగస్టు 15 నుంచి ప్రొద్దుటూరులో ప్లాస్టిక్‌పై సంపూర్ణ నిషేధం అమలు లక్ష్యం ● మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస విశ్వనాథ్



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి ఆగస్టు 05: –** పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రొద్దుటూరును ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు మున్సిపాలిటీ కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని మున్సిపల్ కమిషనర్ తూతిక శ్రీనివాస విశ్వనాథ్ తెలిపారు. ప్రజల సహకారం ఉంటే ప్లాస్టిక్ రహిత ప్రొద్దుటూరును సాధించడం కష్టమేమీ కాదని ఆయన పేర్కొన్నారు. ఆగస్టు 15 నుంచి పట్టణంలో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక (బ్లూప్రింట్) సిద్ధం చేసినట్లు వెల్లడించారు. వ్యాపారులు స్వచ్ఛందంగా ప్లాస్టిక్ క్రయవిక్రయాలు, వినియోగాన్ని నిలిపివేయాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే భారీ జరిమానాలతో పాటు శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్లాస్టిక్ నియంత్రణ కోసం ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రొద్దుటూరులో రోజుకు 18 నుంచి 20 టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలను పారిశుధ్య కార్మికులు సేకరిస్తున్నారని, పర్యావరణానికి పెను ముప్పుగా మారుతున్న ప్లాస్టిక్‌ను నిర్మూలించేందుకు వ్యాపార సంస్థలు, ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు. స్వచ్ఛ సంకల్ప దీక్షలో భాగంగా ఆగస్టు 6న మెప్మా ఆధ్వర్యంలో భారీ అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొనే ఈ ర్యాలీ అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ నుంచి ప్రారంభమై మెయిన్ రోడ్డులోని శివాలయం వరకు కొనసాగుతుందని చెప్పారు. అనంతరం మానవహారం నిర్వహించి ప్రజలు, వ్యాపారులకు ప్లాస్టిక్ నివారణపై అవగాహన కల్పించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మెప్మా సీఎంఎం మహాలక్ష్మి, శానిటరీ సూపర్‌వైజర్ నూర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# శిల్పారామంలో ఘనంగా 12వ జాతీయ చేనేత దినోత్సవం



**శేరిలింగంపల్లి మన జన ప్రగతి ఆగస్టు 05:–** శిల్పారామం మాదాపూర్ లో ఆఫీస్ అఫ్ ది కమీషనర్ ఫర్ హ్యాండ్లూమ్స్, మినిస్ట్రీ అఫ్ టెక్స్టైల్స్ , గోవేర్నఎన్ట్ అఫ్ ఇండియా మరియు వీవెర్స్ సొసైటీ హైదరాబాద్ , శిల్పారామం సంయుక్త నిర్వహణలో 12 వ జాతీయ చేనేత దినోత్సవాన్ని చేనేత కళాకారుల సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆఫీస్ అఫ్ ది హెడ్ వీవర్స్ సర్వీస్ సెంటర్ అరుణ్ కుమార్ , నటిమణులు అమల, జయలలిత, గాయత్రీ భార్గవి మరియు పద్మశ్రీ గజం గోవర్ధన్,పద్మశ్రీ గజం అంజయ్య, పద్మశ్రీ చింతకింది మల్లేశం ముఖ్య అతిధులుగా విచ్చేసి ఎత్నిక్ హాల్ లో ఏర్పాటు చేసిన చేనేత చీరలను మరియు మగ్గం చీర నేతలో కష్టాల వివరాలను తెలుసుకున్నారు.

# బాధిత కుటుంబాలకు భరోసా పోలీసుల ప్రాథమిక విధి

## ● చోరీ సొత్తును బాధితురాలికి అందజేసిన పోలీస్ సిబ్బంది



**సింహాద్రిపురం మన జనప్రగతి ఆగస్టు 05:** బాధిత కుటుంబాలకు భరోసా కల్పించడం పోలీసుల ప్రాథమిక విధి అని చోరీ సొత్తును బాధితులకు అందజేస్తూ సింహాద్రిపురం ఏ ఎస్ ఐ సిద్ధార్థ పేర్కొన్నారు. వివరాల్లోకి వెళితే సింహాద్రిపురం గ్రామ పరిధిలో గడచిన ఏప్రిల్ మాసంలో ఇత్తడి మరియు రాగి వస్తువులను శుభ్రం చేస్తామంటూ నమ్మబలుకుతూ రంగనాయకమ్మ మెడలోని సుమారు మూడు తులాల బంగారు చైన్ ను అపహరించిన కేసుకు సంబంధించి అనేక మలుపులు తిరుగుతూ నిందితుడిని అదుపులోనికి తీసుకొని రికవరీ చేసి కోర్టు ప్రొసీడింగ్స్ ఫాలో అవుతూ బాధితులకు పోలీసు సిబ్బంది సొమ్మును అందజేయడం పట్ల బాధితులు హర్షం వ్యక్తం చేస్తూ పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సింహాద్రిపురం పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు బాధితురాలు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకంపై ఆకస్మిక తనిఖీ

## ● మండల విద్యాశాఖ అధికారులు,వీరన్న, మల్లికార్జున



**బొమ్మనహాల్ మన జనప్రగతి ఆగస్టు 05: –** మండల పరిధిలో గోవిందవాడ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని మండల విద్యాశాఖ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు,అనంతరం మాట్లాడుతూ.. విద్యార్థులకు అందిస్తున్న భోజనంలో నాణ్యత లేకపోతే రాజీ పడే ప్రసక్తే లేదన్నారు,మరియు వంటశాల పరిశుభ్రత,ఆహార పదార్థాల నిల్వ,మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అనే అంశాలను పరిశీలించారు,ఈ సందర్భంగా విద్యార్థులతో నేరుగా మాట్లాడి భోజనం నాణ్యతపై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు, విద్యార్థులకు ప్రతిరోజూ నాణ్యమైన,పోషకాహారం అందించాలని,వంటశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని వంట సిబ్బందికి సూచించారు,ప్రభుత్వ నిబంధనల మేరకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలనిఆదేశించారు,ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు వీరన్న, మల్లికార్జున,గ్రామ పెద్దలు తెలుగుదేశం పార్టీ నాయకులు సోమనాథ్ గౌడ్,కావలి వేమన్న, యస్.జి.వన్నురుస్వామి,కట్టెంల్లి సుంకన్న,చెవుల వన్నురుస్వామి సి.అర్.పి భాస్కర్,పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరులో శ్రీ అగస్త్యేశ్వర స్వామివారికి వైభవంగా సహస్ర ఘట్టాభిషేకం



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి ఆగస్టు 05:**-ప్రొద్దుటూరులోని శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో బుధవారం తెల్లవారుఝాము నుంచే శ్రీ అగస్త్యేశ్వర స్వామివారికి అత్యంత వైభవంగా సహస్ర ఘట్టాభిషేక మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా 108 కడవలతో వెయ్యి సార్లు స్వామివారికి అభిషేకం నిర్వహించడం విశేషంగా నిలిచింది. ఈ మహోత్సవంలో భాగంగా ఆలయ ప్రదక్షిణ, గోపూజ, గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవాచనం, పంచగవ్య కార్యక్రమాలు, విరాటపర్వ పారాయణం నిర్వహించారు. అనంతరం భక్తులు కడవలతో పవిత్ర జలాలను తీసుకుని ఆలయ తిరుమాడ వీధుల్లో శోభాయాత్రగా ప్రదక్షిణ నిర్వహించి, స్వామివారికి సహస్ర ఘట్టాభిషేకం చేశారు. తదనంతరం వరుణ హోమం, మహా పూర్ణాహుతి కార్యక్రమాలు వేద మంత్రోచ్చారణల నడుమ ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలకు వేలాది మంది భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో కె.వి. రమణ, ఆలయ చైర్మన్ వంగల నారాయణరెడ్డి, పాలకమండలి సభ్యులు భక్తులకు అవసరమైన ఏర్పాట్లు పర్యవేక్షించారు. కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య విజయవంతంగా ముగిసింది.

# బొమ్మనహాల్‌లో డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా విడుదల చేసిన, తహశీల్దార్ రఘు

**- తుది జాబితాలో పురుషులు 20,660.. మహిళలు 20,855.. ఇతరులు 13 మంది వెల్లడి**



**బొమ్మనహాల్ మన జనప్రగతి ఆగస్టు 05:**-ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (సర్-2026)లో సర్వే లో భాగంగా చెప్పటిన మండల డ్రాఫ్ట్ ఓటర్ల తుది జాబితాన మండల తహశీల్దార్ రఘు బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రఘు మాట్లాడుతూ. మండలంలోని మొత్తం 61 పోలింగ్ కేంద్రాల పరిధిలో నమోదైన 47,004 మంది డ్రాఫ్ట్ ఇందులో మరణించినవారు 2212 మంది,మరియు శాశ్వతంగా వలస వెళ్ళినవారు 2296 మంది ఇందులో డబుల్ ఓటర్లు 699 మంది,మరియు 269 మంది గైహాజరు అయ్యేనట్లు మొత్తం మీదుగా 5,476 మంది పేర్లను తొలగింపునకు ప్రతిపాదించినట్లు తెలిపారు, అదేవిదంగా చివరిగా డ్రాఫ్ట్ తుది జాబితాలో పురుషులు,20,660 మహిళలు,20,855 మరియు 13 మంది ఇతరులు కలిపి మొత్తం 41,528 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు,అదేవిదంగా ఎవరికైనా డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు,సూచనలు ఉంటే నిర్ణీత గడువులోగా సంబంధిత బూత్ లెవల్ అధికారులను సంప్రదించాలని,తహశీల్దార్ రఘు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ,బాలకృష్ణ, సీనియర్ అసిస్టెంట్,వీఆర్వోలు, బిఎల్వోలు,పాల్గొన్నారు.

# నాలుగు గ్రామాల్లో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

**- తల్లిపాల ప్రాధాన్యంపై గర్భిణులు,బాలింతలకు అవగాహన**



**విడపనకల్ మన జనప్రగతి ఆగస్టు 05:**-విడపనకల్ మండల పరిధిలోని పాల్తూరు, చీకలగురికి, హావలిగి, ఉండబండ గ్రామాల్లో బుధవారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఐసీడీఎస్ సీడీపీఓ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో సూపర్వైజర్ పుష్ప పాల్గొని, పుట్టిన వెంటనే శిశువుకు తల్లిపాలు ఇవ్వడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. తొలి ఆరు నెలల పాటు శిశువుకు తల్లిపాలే సంపూర్ణ ఆహారమని, తల్లిబిడ్డ ఆరోగ్యానికి తల్లిపాలు ఎంతో కీలకమని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, ఆయాలు, గర్భిణులు, బాలింతలు, గ్రామ పెద్దలు మరియు మహిళలు పాల్గొన్నారు. అవసరమైతే దీనికి ఆకర్షణీయమైన ప్రధాన శీర్షిక మరియు ఉపశీర్షికతో పత్రిక ప్రచురణకు అనువుగా కూడా సిద్ధం చేస్తాను.

# తెదేపా నాయకులు ప్రజలతో మమేకం కావాలి



**వేంపల్లె మన జనప్రగతి ఆగస్టు 05:** తెదేపా నాయకులు,కార్యకర్తలు క్షేత్రస్థాయికి వెళ్లి ప్రజలతో మమేకమై పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల టిడిపి పరిశీలకుడు అజ్జు గుట్టు రఘునాథరెడ్డి అన్నారు. వేంపల్లి లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ ఇంచార్జులు, యూనిట్ ఇంచార్జులు, బూత్ ఇంచార్జులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ సంస్థాగత బలోపేతం, ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం విజయవంతం, ప్రతి బూత్‌లో పార్టీని మరింత బలోపేతం చేసే కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని, ప్రజలతో నిరంతరం మమేకమై వారి సమస్యలను తెలుసుకుని పార్టీకి మరింత బలం చేకూర్చేలా పనిచేయాలని సూచించారు. అదేవిధంగా పార్టీ శ్రేణులందరూ సమన్వయంతో పనిచేస్తూ రానున్న కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల టిడిపి కన్వీనర్ రామ మునిరెడ్డి, వేంపల్లి టిడిపి పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, పలువురు పార్టీ నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులు సైబర్ నేరాలు, డ్రగ్స్, బాల్య వివాహాలు దూరంగా ఉండాలి


**• చట్టాని అతిక్రమిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు • డ్రగ్స్‌కు,బాల్య వివాహాలు దూరంగా ఉంటేనే ఉజ్వల భవిష్యత్తు: మండల సబ్ ఇన్స్పెక్టర్,నబిరసుల్**



**బొమ్మనహాల్ మన జనప్రగతి ఆగస్టు 05:**-జిల్లా ఎస్పీ పి.జగదీష్ (ఐపీఎస్) ఆదేశాల మేరకు బొమ్మనహాల్ మండల పరిధిలో గోవిందవాడ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు,మండల సబ్ ఇన్స్పెక్టర్ నబిరసూల్ అధ్వర్యంలో సైబర్ నేరాలు, డ్రగ్స్,మహిళా భద్రత,బాల్య వివాహాలు,శిరస్త్రాణం,టోల్ ఫ్రీ నెంబర్,ట్రాఫిక్ నిబంధనలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు,ఈ సందర్భంగా మండల సబ్ ఇన్‌స్పెక్టర్ నబిరసుల్ మాట్లాడుతూ..నేటి విద్యార్థులే దేశ భవిష్యత్తుకు పునాది అని అందువల్లన ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలు,మత్తు పదార్థాలకు, బాల్య వివాహాలకు దూరంగా ఉంటూ,లక్ష్యసాధనకు కృషి చేస్తూ మిమ్మల్లి నమ్ముకున్న తల్లిదండ్రులు నమ్మకని వమ్ము చేయకుండా కష్ట పడి చదివి ఉన్నతస్థాయి ఎదగవలసిన బాధ్యత మీపై ఎంతైనా ఉన్నదని తెలియజేశారు,ముఖ్యంగా ప్రస్తుత కాలంలో సోషల్ మీడియాలో అపరిచితులతో వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని,గంజాయి,మత్తు పదార్థాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు,ముఖ్యంగా మహిళా భద్రతపై విద్యార్థినులకు చట్టాలపైన అవగాహన కల్పిస్తూ ఎప్పుడైనా ఎక్కడైనా అత్యవసర పరిస్థితుల్లో ఉన్నపుడు తప్పకుండా 100, 112 హెల్ప్‌లైన్‌లు,శక్తి యాప్ ద్వారా పోలీసుల సహాయం పొందే విధానాన్ని వివరించారు, అదేవిధంగా పల్లె గ్రామంలో ఎక్కువగా బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని,మైనర్లు వాహనాలు నడపకూడదని,ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు, పొరపాటున ఎవరైనా చట్టని అతిక్రమించి చేతులోకి తీసుకోవాలని చూస్తే మాత్రం ఎంతటి వారైనా ఉపేక్షించేదే లేదని హెచ్చరించారు,ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖధికారులు, వీరన్న, మల్లికార్జున, ప్రధానోపాధ్యాయులు,రాజసురుడు,గ్రామ పెద్దలు తెలుగుదేశం పార్టీ నాయకులు, సోమనాథ్ గౌడ్, మాజీ ఎంపీటీసీ కావలి వేమన్న, యస్.జి.వన్నురుస్వామి,కట్టెంలిసుంకన్న,చెవుల వన్నురుస్వామి, మహదేవ్,ఉపాధ్యాయులు విద్యార్థిని,విద్యార్థులు, పాల్గొన్నారు.

# అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే...శ్రీ చౌడేశ్వరి దేవి జయంతి మహోత్సవాలకు సర్వం సిద్ధం

**- ఆగస్టు 12న వైభవంగా వేడుకలు 21న సామూహిక వరలక్ష్మీ వ్రతం**




**ఉరవకొండ మన జనప్రగతి ఆగస్టు 05:**-"అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే" అనే నినాదంతో ఉరవకొండ పట్టణంలోని చౌడేశ్వరి కాలనీలో ఉన్న శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో ఆగస్టు 12న శ్రీ చౌడేశ్వరి దేవి జయంతి మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ మేరకు ఆలయ కమిటీ ప్రత్యేక ఆహ్వాన పత్రికను విడుదల చేసి భక్తులను వేడుకలకు ఆహ్వానించింది. మహోత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం 7 గంటలకు గణపతి, నవగ్రహ, ఈశ్వర స్వామి పూజలు, నవగ్రహ ఆరాధనతో కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. అనంతరం అమ్మవారికి హోమాలు, ప్రత్యేక అభిషేకాలు, ఉత్సవమూర్తికి స్నపనాభిషేకం, పట్టువస్త్ర సమర్పణ, మహామంగళహారతి, తీర్థప్రసాద వినియోగం నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా, సాయంత్రం ఊంజల్ సేవ, ఊరేగింపు సేవలను ఘనంగా నిర్వహించనున్నారు. అదేవిధంగా ఆగస్టు 21న శ్రావణ శుక్రవారం సాయంత్రం 6 గంటల నుంచి ఆలయ ప్రాంగణంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని వైభవంగా నిర్వహించనున్నారు. అనంతరం మహామంగళహారతి, ప్రసాద వితరణ కార్యక్రమాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుడు చందా రాము మాట్లాడుతూ, శ్రీ చౌడేశ్వరి దేవి జయంతి మహోత్సవాలు, సామూహిక వరలక్ష్మీ వ్రతంలో ఉరవకొండతో పాటు పరిసర ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ వేడుకలను విజయవంతం చేసి ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత ఉజ్వలంగా తీర్చిదిద్దాలని ఆయన విజ్ఞప్తి చేశారు. "అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే" అనే విశ్వాసంతో భక్తులు పెద్ద ఎత్తున హాజరై మహోత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ కోరింది.

# శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యం..!

**- ప్రొద్దుటూరు పోలీస్ స్టేషన్లలో ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆకస్మిక తనిఖీలు.**




**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి ఆగస్టు 05:**-జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించడంపై ప్రత్యేక దృష్టి సారించిన జిల్లా పోలీసు సూపరింటెండెంట్ (ఎస్పీ) నచికేత్ విశ్వనాథ్ బుధవారం ప్రొద్దుటూరు పట్టణంలోని పలు పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్లలో రికార్డుల నిర్వహణ, కేసుల దర్యాప్తు తీరు, పెండింగ్ కేసుల స్థితి,సిబ్బంది విధి నిర్వహణ, ప్రజల ఫిర్యాదుల పరిష్కార విధానాన్ని క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ వారీగా నమోదైన కేసులు, వాటి దర్యాప్తు పురోగతి, చార్జ్‌షీట్ల దాఖలు, విచారణలో ఉన్న కేసులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నేరాల దర్యాప్తులో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా చట్టపరమైన విధానాలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను అత్యంత బాధ్యతతో స్వీకరించి వెంటనే స్పందించాలని,ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఎస్పీ స్పష్టం చేశారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి వ్యక్తికి న్యాయం జరుగుతుందనే విశ్వాసం కలిగేలా పారదర్శకమైన సేవలు అందించాలని సూచించారు. జిల్లాలో నేరాల నియంత్రణ కోసం బీట్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని, రాత్రి గస్తీ, వాహన తనిఖీలు, అనుమానితులపై నిఘా చర్యలను మరింత కట్టుదిట్టం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణా, మాదకద్రవ్యాల విక్రయాలు, జూదం, ఇతర నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, మహిళలకు సంబంధించిన ఫిర్యాదులను సున్నితంగా పరిశీలించి చట్టపరమైన చర్యలు వేగంగా చేపట్టాలని సూచించారు. ప్రజలతో స్నేహపూర్వక సంబంధాలు కొనసాగిస్తూ కమ్యూనిటీ పోలీసింగ్‌ను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని పేర్కొన్నారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్లలో పరిశుభ్రత, క్రమశిక్షణ, రికార్డుల నిర్వహణ, డిజిటల్ నమోదు వ్యవస్థలను ఎప్పటికప్పుడు నవీకరించాలని సూచించారు. విధి నిర్వహణలో అప్రమత్తత, సమయపాలన, బాధ్యతాయుతమైన సేవల ద్వారానే పోలీస్ శాఖపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరుగుతుందని ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ తెలిపారు.



# గర్భిణులు,బాలింతలకు తల్లిపాలపై సూచనలు

**• తల్లిపాలే శిశువుకు తొలి టీకా**

**బొమ్మనహాల్ మన జనప్రగతి ఆగస్టు 05:**-తల్లిపాల వారోత్సవాల సందర్భంగా బొమ్మనహాల్ మండల పరిధిలో బందూరు గ్రామ అంగన్వాడీ కేంద్రంలో గర్భిణులు,బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు,ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ..పుట్టిన అరగంటలోపే శిశువుకు ముర్రుపాలు పట్టించాలని, అందులో ఉండే కొలస్ట్రం (ముర్రుపాలు) శిశువుకు తొలి టీకాలా పనిచేసి రోగనిరోధక శక్తిని పెంచడంతో పాటు ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు దోహదపడుతుందని వివరించారు,అలాగే పుట్టిన తొలి ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, తల్లిపాలకు ప్రత్యామ్నాయం లేదని తెలిపారు,ప్రతి బిడ్డకు తల్లిపాలు అందేలా కుటుంబ సభ్యులు కూడా సహకరించాలని తల్లిపాలే శిశువుకు సంపూర్ణ పోషకాహారమని అవగాహన కల్పించారు. ఆరోగ్య కార్యకర్త గోవర్ధన్, అంగన్వాడీ కార్యకర్త వనజాక్షి, గర్భిణులు,బాలింతలు పాల్గొన్నారు.

# తల్లి పాలే బిడ్డకు శ్రేయస్కరం



**వీరబల్లి మన జనప్రగతి ఆగస్టు 05:**-తల్లి పాలే బిడ్డ కు శ్రేయస్కరమని వీరబల్లి ఐసిడిఎస్ సూపర్వైజర్ తులశమ్మ పేర్కొన్నారు. మండల పరిధిలోని దిగువరాచపల్లి గ్రామం పెద్దహరిజనవాడలోని అంగన్వాడీ కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐసిడిఎస్ సూపర్వైజర్ తులశమ్మ మాట్లాడుతూ ప్రకృతి ప్రసాదించిన అత్యుత్తమమైన పౌష్టికాహారం తల్లి పాల నుండే లభిస్తుందని, తల్లి పాలు ఇవ్వడం వలన అటు పిల్లలకు ఇటు తల్లి కి ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. పిల్లలకు రోగనిరోధక శక్తి లభించాలంటే తల్లి పాలు పట్టించాలని, తల్లి పాల అవశ్యకత ను ముర్రుపాల ప్రాముఖ్యతను బాలింతలు, గర్భిణులు తెలుసుకోవాలని సూచించారు. ఏఎన్ఎం సురేఖ, అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

# డీఎస్సీ అక్రమాలపై వైఎస్సార్‌సీపీ పోరు బాట

**నియోజకవర్గ స్థాయి రిలే నిరాహార దీక్షలను జయప్రదం చేయండి**

**ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పిలుపు**



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి ఆగస్టు 05:**రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం చేసిన నిర్వాకం వలన నిరుద్యోగ యువతకు, విద్యార్థులకు జరిగిన అన్యాయం పై,డీఎస్సీ అక్రమాలపై మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తలపెట్టిన నియోజకవర్గ స్థాయి రిలే నిరాహార దీక్షలను విజయవంతం చేయాలని జిల్లా ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాలలో భాగంగా నియోజకవర్గస్థాయిలోని ప్రధాన కేంద్రాలలో కూటమి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను నిరసించి పాలక ప్రభుత్వానికి కనువిప్పు కలిగే విధంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ రిలే నిరాహార దీక్షకు సంఘీభావంగా నిరుద్యోగులు,యువత, విద్యార్థులు,మేధావులు, స్వచ్ఛంద సంస్థల వారు మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల నాయకులు కార్యకర్తలు స్వచ్ఛందంగా తరలి వచ్చి డీఎస్సీ భాదితులకు మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు.

మనజనప్రగతి

06- 08 - 2026

# అసైన్డ్ భూముల సమస్యలపై రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యుల క్షేత్రస్థాయి పరిశీలన

**15 రోజుల్లో విచారణ పూర్తి చేసి అర్హుల పేర్లు నమోదు చేయాలి.**

**రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు మేకల బిక్షం (దాసు),డాక్టర్ పి.గౌతమ్ రాజు.**



**కర్నూలు బ్యూరో మన జనప్రగతి ఆగస్టు 05:-** షెడ్యూల్డ్ కులాలకు ప్రభుత్వం కేటాయించిన అసైన్డ్ భూముల పరిరక్షణకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని, బాధితులకు న్యాయం జరిగేలా సంబంధిత అధికారులు చట్టబద్ధంగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు మేకల బిక్షం (దాసు), డాక్టర్ పి. గౌతమ్ రాజు ఆదేశించారు.బుధవారం కర్నూలు జిల్లాలోని కల్లూరు మరియు ఓర్వకల్లు మండలాల్లో అసైన్డ్ భూములకు సంబంధించిన ఫిర్యాదులపై కమిషన్ సభ్యులు క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించారు. భూ వివాదాలకు సంబంధించిన వాస్తవ పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించి, బాధితుల నుంచి వినతులు స్వీకరించారు. అలాగే సంబంధిత రెవెన్యూ అధికారుల నుంచి రికార్డులు, పరిపాలనా చర్యలు, భూముల ప్రస్తుత స్థితిపై సమగ్ర వివరాలు తెలుసుకున్నారు.కల్లూరు మండలం పందిపాడు గ్రామంలోని సర్వే నెం. 26/A2లో 0.90 సెంట్ల అసైన్డ్ భూమికి సంబంధించిన ఎం.ఎస్. ఆంజనేయులు ఫిర్యాదుపై కమిషన్ సభ్యులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. భూమి కేటాయింపు వివరాలు, రెవెన్యూ రికార్డులు, ప్రస్తుతం ఉన్న పరిస్థితులు, గతంలో చేపట్టిన పరిపాలనా చర్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాధితుడితో ప్రత్యక్షంగా మాట్లాడి సమస్యకు సంబంధించిన పూర్తి వివరాలను నమోదు చేసుకుని, చట్టబద్ధంగా విచారణ పూర్తి చేసి బాధితుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అనంతరం ఓర్వకల్లు మండలం ఉసేనాపురం గ్రామంలోని సర్వే నెం. 721లో 5.00 ఎకరాల అసైన్డ్ భూమికి సంబంధించిన రాజా పోగు మద్దయ్య ఫిర్యాదుపై క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించారు. భూమి స్వాధీనం, రెవెన్యూ రికార్డులు, సరిహద్దులు, వివాదానికి దారితీసిన పరిస్థితులను అధికారులతో సమీక్షించారు. షెడ్యూల్డ్ కులాలకు కేటాయించిన అసైన్డ్ భూమి ఆన్‌లైన్ రికార్డుల్లో ఇతరుల పేరు నమోదు కావడంపై కమిషన్ సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై సమగ్ర విచారణ నిర్వహించి, 15 రోజుల్లో సమస్యను పరిష్కరించి అర్హులైన బాధిత కుటుంబం పేరును ఆన్‌లైన్ రికార్డుల్లో నమోదు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కమిషన్ సభ్యులు మాట్లాడుతూ.. అసైన్డ్ భూములకు సంబంధించిన ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా, పారదర్శకంగా విచారించి, సంబంధిత చట్టాలు మరియు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అర్హులైన లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. భూ హక్కుల పరిరక్షణ విషయంలో నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రతి అంశాన్ని బాధ్యతాయుతంగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సామాజిక న్యాయం, షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ పనిచేస్తోందని, ప్రజల నుంచి అందిన ప్రతి ఫిర్యాదును క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టేందుకు రాష్ట్ర ఎస్సీ కమిషన్ కట్టుబడి ఉందని సభ్యులు తెలిపారు. క్షేత్రస్థాయిలో పరిశీలించిన అంశాలపై సమగ్ర నివేదికను రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్‌కు సమర్పించి, బాధితులకు న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో సందీప్ కుమార్, కల్లూరు తహసీల్దార్ ఆంజనేయులు, ఓర్వకల్లు తహసీల్దార్ విద్యాసాగర్, సాంఘిక సంక్షేమ అధికారి మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల రైల్వే రాయితీని పునరుద్ధరించాలి

**● ప్రధాని మోదీ,రైల్వే మంత్రికి కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి లేఖ**



**న్యూఢిల్లీ/పులివెందుల అర్బన్ మన జనప్రగతి ఆగస్టు 05:** భారతీయ రైల్వేలో గుర్తింపు పొందిన జర్నలిస్టులకు గతంలో వర్తించిన రైలు ప్రయాణ రాయితీని వెంటనే పునరుద్ధరించాలని కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి డిమాండ్ చేశారు.ఈ మేరకు ఆయన బుధవారం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ,కేంద్ర రైల్వే,ఐటీ అండ్ సమాచార ప్రసారాల శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌కు అధికారిక డీఓ లేఖలు రాశారు.జర్నలిస్టులకు రైల్వే ప్రయాణ రాయితీ అనేది 1950ల చివర నుండి అమలవుతున్న ఒక దీర్ఘకాలిక సంక్షేమ చర్య అని ఎంపీ గుర్తుచేశారు.కాలక్రమేణా 2009లో ఫోటో ఐడీ కార్డ్ విధానం,2010లో జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు (భార్య/భర్త, ఆధారపడిన పిల్లలు, సహాయకుడికి) కూడా 50% రాయితీ విస్తరణ,మరియు 2016 బడ్జెట్‌లో ఐ.ఆర్.సి.టీ.సి ద్వారా ఆన్‌లైన్ ఇ-టికెటింగ్ వెసులుబాటు వంటి పారదర్శకమైన సంస్కరణలు వచ్చాయని పేర్కొన్నారు.మార్చి 2020లో కోవిడ్-19 మహమ్మారి వ్యాప్తి సమయంలో అనేక రకాల రాయితీలతో పాటు జర్నలిస్టుల కన్సెషన్‌ను కూడా రైల్వే శాఖ నిలిపివేసిందని తెలిపారు. అయితే,మహమ్మారి ముగిసి సాధారణ రైలు సర్వీసులు పునరుద్ధరించబడినప్పటికీ, జర్నలిస్టులకు ఇచ్చే ఈ సదుపాయాన్ని మాత్రం ఇప్పటివరకు పునరుద్ధరించకపోవడం శోచనీయమని ఆయన లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజాస్వామ్య నాలుగో స్తంభంగా నిలుస్తూ సమాజం పట్ల జర్నలిస్టులు అందిస్తున్న అపారమైన సేవలను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. ప్రాధాన్యతా ప్రాతిపదికన జర్నలిస్ట్ కన్సెషన్ పాస్‌ను పునరుద్ధరించేలా రైల్వే మంత్రిత్వ శాఖకు తగిన ఆదేశాలు జారీ చేయాలని ప్రధాని నరేంద్ర మోదీని, అలాగే తక్షణమే చర్యలు తీసుకోవాలని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌లను ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి తమ లేఖల ద్వారా అభ్యర్థించారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**- టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ రెడ్డి**



**వేంపల్లె మన జనప్రగతి ఆగస్టు 05:**కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలను కార్యకర్తలు ప్రజలకు తీసుకెళ్లాలని మండల టిడిపి పరిశీలకుడు అజ్జుగుట్టు రఘునాథరెడ్డి పేర్కొన్నారు.మండలంలోని కుమ్మరాంపల్లి గ్రామంలో టిడిపి ఇన్చార్జి చెప్పలి ఆర్మీ రెడ్డయ్య నేతృత్వంలో ఇంటింటికీ తెలుగుదేశం రెండేళ్ల నమ్మకం అభివృద్ధి - సంక్షేమం డోర్-టు-డోర్ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజలకు ప్రభుత్వ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రజలను నేరుగా కలిసి, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. రాష్ట్ర అభివృద్ధితో పాటు గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరేలా కృషి జరుగుతోందని తెలియజేశారు.అలాగే ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ మరింత అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని అజ్జుగుట్టు రఘునాథరెడ్డి వెల్లడించారు. కార్యక్రమంలో మండల తెదేపా కన్వీనర్ రామ మునిరెడ్డి, జిల్లా తెదేపా నేతలు బాలస్వామి రెడ్డి జగన్నాథరెడ్డి, నందిపల్లి రామ గంగిరెడ్డి, తెదేపా నేతలు అలిరెడ్డి పల్లె బాలకృష్ణారెడ్డి, శివకృష్ణారెడ్డి, దిల్మాంగే చంద్రశేఖర్ రెడ్డి, బక్షు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పాఠశాలలో స్కౌట్‌గైడ్ యూనిట్లు ఏర్పాటు చేయాలి

**● జిల్లా విద్యాశాఖాధికారి డా.కె.సుబ్రహ్మణ్యం**





**అన్నమయ్య జిల్లా బ్యూరో మన జనప్రగతి ఆగస్టు 05:-** జిల్లాలోని ప్రతి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో స్కౌట్‌గైడ్ యూనిట్లను తప్పనిసరిగా ఏర్పాటు చేసి, విద్యార్థులను పెద్ద సంఖ్యలో స్కౌటింగ్ ఉద్యమంలో భాగస్వాములను చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి డా. కె. సుబ్రహ్మణ్యం పిలుపునిచ్చారు.మదనపల్లెలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన ప్రధానోపాధ్యాయుల సమావేశంలో స్కౌట్ ప్రవేశాల పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రతి పాఠశాలలో బాలురకు స్కౌట్ యూనిట్, బాలికలకు గైడ్ యూనిట్ ఏర్పాటు చేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. విద్యా శాఖ అకాడమిక్ క్యాలెండర్‌లో పొందుపరిచిన స్కౌట్‌గైడ్ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు.స్కౌటింగ్ ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, సేవాభావం, దేశభక్తి, సామాజిక బాధ్యత పెంపొందుతాయని, ఇవే భవిష్యత్తులో వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతాయని తెలిపారు. స్కౌటింగ్‌లో రాజ్యపురస్కార్ వంటి ఉన్నత పురస్కారాలు పొందిన విద్యార్థులకు ఉన్నత విద్య, ఉద్యోగాల్లో ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రత్యేక ప్రాధాన్యత, రిజర్వేషన్ సౌకర్యాలు లభిస్తాయని వివరించారు. **మార్చ్‌పాస్ట్‌కు 64 మంది స్కౌట్స్, గైడ్స్ ఎంపిక**స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మదనపల్లె పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించనున్న జిల్లా స్థాయి మార్చ్‌పాస్ట్‌లో పాల్గొనే విద్యార్థుల ఎంపిక కార్యక్రమం కూడా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగింది. జిల్లా కార్యదర్శి మడితాటి నరసింహారెడ్డి పర్యవేక్షణలో విద్యార్థుల ఎత్తు, శారీరక దారుఢ్యం, క్రమశిక్షణ తదితర అంశాలను పరిశీలించి 32 మంది స్కౌట్స్, 32 మంది గైడ్స్ను ఎంపిక చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ మడితాటి నరసింహారెడ్డి, అడ్వాన్స్‌డ్ స్కౌట్ మాస్టర్ నాగరాజు, మహమ్మద్ ఖాన్, బేసిక్ స్కౌట్ మాస్టర్ హర్షవర్ధన్ రెడ్డి, ఎంఈఓ రెడ్డి శేఖర్, జిల్లా సైన్స్ అధికారి శ్రీధర్, డీసీఈబీ కార్యదర్శి గంగాధర్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రతి నీటి చుక్క ఒడిసి పట్టి నగరంలో నీటి కష్టాలకు చెక్ పెడతాం: తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి



**తిరుమల మన జనప్రగతి ఆగస్టు 05:-** తిరుమల శేషాచల కొండల నుండి వచ్చే ప్రతి నీటి చుక్క ఒడిసి పట్టి నగరంలో నీటి కష్టాలకు చెక్ పెట్టేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి తెలిపారు. సిటీ ఆఫ్ లేక్స్ ప్రాజెక్ట్ లో భాగంగా మున్సిపల్, తుడా, ఇరిగేషన్ అధికారులతో కలిసి తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి, కమిషనర్ శారదా దేవి లు నగరంలోని దివ్యారామం, మాల్వాడి గుండం, కపిల్ తీర్థం ఫారెస్ట్ ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుపతి నగర ప్రజలకు త్రాగునీటి కొరత రాకుండా శేషాచల కొండల నుంచి వచ్చే వర్షపునీటిని నిలువ చేసేందుకు పరిశీలన చేశామన్నారు. నీటిని ఇక్కడే నిల్వ చేయడం భూగర్భ జలాలు పెరగడంతో పాటు తిరుపతి లో నీటి కొరత లేకుండా ఉంటుందన్నారు. కపిల్ తీర్థం ఫారెస్ట్ లో మూడు కుంటలు ఉన్నాయని వాటిని మరింత పెంచితే కొంతమేర నీటిని నిల్వ ఉంచేందుకు వీలుంటుందని తెలిపారు. 200 మీటర్ల మేర ఇంకుడు గుంతలు ఏర్పాటు చేస్తే భూగర్భ జలాలు పెరుగుతాయని తెలిపారు. ఐదు కిలోమీటర్ల మేర ఉన్న ఈ ప్రదేశంలో మరింత పెద్దగా పాండ్స్ ఏర్పాటు చేయగలిగితే తిరుపతికి నీటి కొరత తీరుతుందని తెలిపారు. తిరుపతి ప్రజలతో పాటు, తిరుమలకు వచ్చే భక్తులకు తగినంత నీరు అందుబాటులో ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ప్రకృతికి దెబ్బ తినకుండా ఈ ప్రదేశంలో నీటి నిలువ చేసేందుకు తగు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. పేరూరు చెరువును కూడా సుందరంగా తీర్చిదిద్దుతున్నామని టెండర్లు కూడా పూర్తయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుడా సెక్రటరీ శ్రీకాంత్ బాబు, సూపరింటెండెంట్ ఇంజినీర్లు రవీంద్ర, శ్యాంసుందర్, ప్రసాద్, మునిసిపల్ ఇంజనీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.లు ప్రసాద్, భాషా, హార్టికల్చర్ ఆఫీసర్ మాలతి, ఏసీపీ పార్వతి ప్రియ, మూర్తి, తుడా, మునిసిపల్, ఇరిగేషన్ అధికారులు ఉన్నారు.



# బొమ్మ వరంలో సంక్షేమంపై ఇంటింటా ప్రచారం చేపడుతున్న కూటమి నాయకులు ముక్కారూపానంద రెడ్డి తదితరులు

**ఓబులవారిపల్లి మన జనప్రగతి ఆగస్టు 05:-** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు ఇంటింటికి అడుగుతున్నాయో లేదా తదితర విషయాలపై బుధవారం ఓబులవారిపల్లి మండలం లోని బొమ్మ వరం గ్రామంలో మన సంక్షేమ శీ పైన ఇంటింటా ప్రచారం కూడా చైర్మన్ టిడిపి ఇన్చార్జ్ ముక్కారూపానంద రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమం ప్రజాభివృద్ధి పథకాలు ప్రజలకు అందుతున్నాయా లేదా ప్రభుత్వ పాలన ఎలా ఉంది తదితర విషయాల పైన కూటమి ప్రభుత్వం పైన అభిప్రాయాలను సేకరిస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కూటమి ప్రభుత్వంలోని సాధ్యం అయిందని ఎన్నడూ లేని విధంగా అన్ని గ్రామాలలో నూ ప్రజా అవసరాలకు మేరకు అభివృద్ధి పథకాలు చేపట్టి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన అందిస్తున్న మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు మంత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు గడ్డం జంగల్ రాజు మరియు సుబ్బరాజు మైనార్టీ నాయకులు వల్లి సాహెబ్ మాజీ ఎంపీపీ వెంకటేశ్వరరాజు సింగల్ విండో అధ్యక్షులు కమతం నాగరాజు పిచ్చి రాజు దళితర కూటమి నాయకులు మహిళలు పాల్గొన్నారు

# టిడిపికి బలహీన వర్గాలే మూల స్తంభాలు.

**- తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గాజుల ఖాదర్ బాషా**



**అన్నమయ్య జిల్లా బ్యూరో మన జనప్రగతి ఆగస్టు 05:-**బడుగు బలహీన వర్గాలు ఎల్లప్పుడూ టిడిపి తో నే ఉన్నాయి అని గాజుల ఖాదర్ భాష పేర్కొన్నారు బుధవారం నాడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు నారా లోకేష్ బాబు ఆదేశాలతో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తమ్ముడు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి సూచన మేరకు గాజుల ఖాదర్ బాషా 99... 100వ భూతు నందు ఇంటింటికి టిడిపి కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నారని అది చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు నాటకాల ధర్నాలు చేస్తున్నారని ప్రతి ఒక్కటి ప్రజలు గమనిస్తున్నారని ఈ రెండు సంవత్సరంల కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధికి ప్రజల నుండి హర్షం వ్యక్తం అవుతున్నదని తెలిపారు ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో ప్రజల నుండి వస్తున్న ఆదరణ వారిలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై సంతోషం వ్యక్తం చేస్తున్నారని ప్రతి నియోజకవర్గంలో టిడిపి నాయకులకు బ్రహ్మరథం పడుతుంటే అసూయతో వైసిపి వారు పిచ్చివాళు మాట్లాడినట్టు మాట్లాడుతున్నారని ఎద్దేవ చేశారు ప్రపంచ నగరంగా అమరావతి నిలిచిపోతుందని చంద్రబాబుపై నమ్మకంతోనే రైతులు వేల ఎకరాల భూములు ఇచ్చారని అది కూడా చూసి ఓర్వలేని పరిస్థితిలో వైసీపీ నేతలు నోటికి వచ్చినట్లు మాట్లాడటం వారి అవివేకానికి నిదర్శనం అన్నారు విమర్శలు మాని ఇప్పటికైనా జరుగుతున్న అభివృద్ధిని చూసి సహకరించాలని వారికి హితవు పలికారు మంత్రివర్యులులోకేష్ బాబు మచ్చలేని నాయకుడని ఆయనపై వైసీపీ నాయకులు బురద చల్లడం వల్ల దేవుని కోటలో కర్మ ఫలం తప్పకుండా అనుభవిస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ అమావాస్య రెడ్డయ్య మణికంఠ బలరాం అమీర్ భాష సూర్యనారాయణ రెడ్డి రోషా హైదర్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

PRINTER, PUBLISHER AND OWNED BY **YADATI VIVEKANANDA REDDY YADAV**, AND PRINTED AT M/S GOKUL PUBLICATIONS, # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), PUBLISHED AT # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), Editor : YADATI VIVEKANANDA REDDY YADAV, E-Mail :manajanapragathi@gmail.com, Cell : 8125555507 RNI No : - APTEL/2021/80174